


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 165 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం 05 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

## ఆలస్యం చేస్తే కష్టం..

జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..
పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!



- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే. ..

2

# పోలీస్ నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

### ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



- కుట్రలపై నిఘా వర్గాల హెచ్చరికలు
- పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ప్రత్యేక భద్రత
- దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై సైబర్ కన్ను
- అత్యవసర సమీక్షలో పాల్గొన్న ఉన్నతాధికారులు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు అందించిన కీలక సమాచారం ఆధారంగా ఆయన డీజీపీ సీవీ ఆనంద్, ప్రభుత్వ మరియు పోలీస్ ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

**కుట్రలపై నిఘా వర్గాల హెచ్చరిక**

పోలీస్ నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించేందుకు కొన్ని రాజకీయ..

2

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో రక్తపాతం..

- పాక్‌పై అంతర్జాతీయ సంస్థల ఆగ్రహం



- పీవోకే ఎన్నికల వేళ పెరిగిపోయిన హింస, అశాంతి
- పాక్ ప్రభుత్వ చర్యలపై ఆమ్నెస్టీ, సీపీజే తీవ్ర ఆందోళన
- జర్నలిస్టుల అదృశ్యంపై వెల్లువెత్తిన విమర్శలు
- నిరసనల్లో ఇప్పటివరకు 80 మంది మృతి చెందినట్లు వెల్లడి
- ఇంటర్నెట్ సేవల నిలిపివేత, మీడియాపై తీవ్ర ఆంక్షలు

2

# ఈ20 పెట్రోల్ కల్తీపై కేంద్రం స్పష్టత..

## - రోజుకు 12 సార్లు నాణ్యత పరీక్షలు

- 87 వేలకు పైగా బంకుల్లో రోజుకు 8-12 సార్లు పరీక్షలు
- క్లోరైడ్ కలుషితం దేశంలో రెండు బంకుల్లోనే గుర్తించినట్లు వెల్లడి
- 2 వేలకుపైగా ఇంధన నమూనాలను పరీక్షించినట్లు తెలిపిన కేంద్రం
- కల్తీ బయటపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- ఈ20లో ఇథనాల్‌కు 99.6 శాతం స్వచ్ఛత తప్పనిసరి

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** ఈ20 పెట్రోల్ నాణ్యతపై వస్తున్న సందేహాలకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టత ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఇంధన నాణ్యతను చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపింది. ప్రస్తుతం 87 వేలకు పైగా పెట్రోల్ బంకుల్లో రోజుకు 8 నుంచి 12 సార్లు కలుషిత/కల్తీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో ఇప్పటివరకు క్లోరైడ్ కలుషితానికి సంబంధించిన రెండు ఘటనలు మాత్రమే గుర్తించినట్లు పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ రెండు పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలను వెంటనే నిలిపివేసినట్లు పేర్కొంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2 వేలకుపైగా ఇంధన నమూనాలను క్లోరైడ్, సల్ఫేడ్ కలుషితానికి పరీక్షించినట్లు వెల్లడించింది. ఎక్కడైనా కలుషితం లేదా కల్తీ బయటపడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇంధన



సరఫరా వ్యవస్థ మొత్తాన్ని ఓఎంసీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపింది. ఈ20లో కలిపే ఇథనాల్ తప్పనిసరిగా బీఐఎస్ ఐఎస్ 15464 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం తెలిపింది. ఇథనాల్ స్వచ్ఛత కనీసం 99.6 శాతం ఉండాలని పేర్కొంది. ప్రతి సరఫరాతో పాటు నాణ్యత ధ్రువీకరణ నివేదిక తప్పనిసరిగా ఉండాలని వెల్లడించింది...

2

## అక్కడకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారు?

- మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు



- బీఆర్ఎస్‌కు క్షుద్ర పూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనలపై ప్రశ్నలు
- జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్
- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్

2

## హైదరాబాద్ కు భారీ వర్ష సూచన..

- ఎల్లో అలర్ట్ జారీ



- వాయుగుండం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు
- హైదరాబాద్ లో నేడు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

2

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణలో వర్షాలు విరామం లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్ : జగ్గారెడ్డి

- తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు
- 7 పేజీలతో నివేదికను పీసీసీ చీఫ్ కు అందించిన జగ్గారెడ్డి
- అందరి నుంచి అభిప్రాయాలను సేకరించి నివేదికను తయారు చేశామన్న జగ్గారెడ్డి



**నేటి శుభోదయ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, వర్గపోరు అంశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి తన సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. మొత్తం 7 పేజీలతో కూడిన ఈ రిపోర్టును సీల్ కవర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఆయన అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలు, వర్గ విభేదాలపై గత పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరువర్గాలు, స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఆ వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నివేదికను రూపొందించినట్లు వెల్లడించారు..

2

## హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు - ఈటల రాజేందర్

- హైడ్రా అనేది పేదలను భయభ్రాంతులకు గురి చేసే సంస్థ అన్న ఈటల
- పేదల నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపాటు
- కోర్టుల ఆదేశాలను కూడా హైడ్రా లెక్కచేయడం లేదని వ్యాఖ్య



2

## కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

### - 25 టన్నులకు పైగా సరుకు స్వాధీనం

- 13 మసాలా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేశామన్న సజ్జనార్
- ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు ఉపయోగిస్తున్నారని వెల్లడి
- కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



2

# పోలీస్ నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

## ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**మొదటిపేజీ తరువాయి..** పార్టీలతో పాటు స్వార్థ శక్తులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో స్పందించిన రేవంత్ రెడ్డి, నియామకాల్లో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా నియమ నిబంధనల ప్రకారం పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**ప్రత్యేక భద్రత మరియు నిఘా చర్యలు:**
**ప్రశ్నపత్రాల భద్రత:** ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలోని అన్ని దశల్లో తీవ్ర అప్రమత్తత వహించాలని సూచించారు.
**కోచింగ్ సెంటర్లపై కన్ను:** పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
**సోషల్ మీడియా దుష్ప్రచారానికి చెక్:** పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**దళారులు, సైబర్ నేరగాళ్లపై కఠిన వైఖరి :** ఉద్యోగాలు ఇప్పిస్తామని అభ్యర్థులను మోసం చేసే దళారులు, నకిలీ వెబ్‌సైట్లు మరియు నకిలీ సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో నిరంతరం నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ముగిసే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ విభాగాలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పాల్గొన్నారు.

# ఆలస్యం చేస్తే చాలా కష్టం..

## జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

## పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

**మొదటిపేజీ తరువాయి..** చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు.

# ఈ20 పెట్రోల్ కల్తీపై కేంద్రం స్పష్టత..

## - రోజుకు 12 సార్లు నాణ్యత పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..** ఇథనాల్ నిల్వకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రతి ట్యాంకర్‌ను స్వీకరించే ముందు పైభాగం, దిగువ భాగం నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించింది. ప్రతి డెలివరీకి ముందు కూడా నాణ్యత తనిఖీలు తప్పనిసరిగా చేస్తున్నట్లు పేర్కొంది. 2024 జులై నుంచి 2026 జూన్ వరకు నాణ్యత ప్రమాణాలు పాటించని 302 ట్యాంకర్లను తిరస్కరించినట్లు కేంద్రం వెల్లడించింది. వీటిలో దాదాపు 10,500 కిలోలీటర్ల ఇథనాల్ ఉన్నట్లు తెలిపింది.

# ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్ : జగ్గారెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే 'ఫస్ట్ బాస్' అని, ఆ తర్వాతి స్థానంలోనే ఎంపీ, మంత్రులు ఉంటారని స్పష్టం చేశారు. అలాగే మూడో ప్రాధాన్యత డీసీసీ అధ్యక్షుడికి ఉంటుందని వ్యాఖ్యానించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించిన వివాదాలు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రధాన స్తంభాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు : ఈటల రాజేందర్

**మొదటిపేజీ తరువాయి..** 'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసే ఒక వేధింపుల సంస్థగా మారిందని ఆయన మండి పడ్డారు. ప్రభుత్వానికి అధికారులను నియమించే విచక్షణాధికారం ఉండవచ్చు కానీ, పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారం మాత్రం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రాను స్థాపించారని ఈటల అన్నారు. నాడు హిట్లర్ ప్రజలను వేధించి తీవ్ర విధ్వంసం సృష్టిస్తే, నేడు రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా తెలంగాణ ప్రజలను అదే రీతిలో వేధిస్తున్నారని ఆరోపించారు. నలభై, యాభై ఏళ్ల క్రితం రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చి చెరువులు, కాలువల పక్కన రెక్కల కష్టం మీద ఇళ్లు కట్టుకున్న పేదల నివాసాలను ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన బడా బాబులకు భూములు కట్టబెట్టడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని బ్లాక్‌మెయిల్ చేయడానికే రేవంత్ రెడ్డి హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని ఈటల విమర్శించారు. ప్రస్తుతం నగరంలో హైడ్రా భయంతో ఇల్లు కొనడానికి కూడా ప్రజలు జంకుతున్నారని వ్యాఖ్యానించారు. రెవెన్యూ, మున్సిపల్, హోం శాఖల కంటే హైడ్రా ఒక సుప్రీం శాఖలా వ్యవహరిస్తోందని, ఆఖరికి కోర్టుల ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదని ధ్వజమెత్తారు. అసలు ఈ సంస్థ సీఎం రేవంత్ రెడ్డి మాటైనా వింటుందో లేదో అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో రక్తపాతం..

## - పాక్‌పై అంతర్జాతీయ సంస్థల ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి..**
పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడ తీవ్ర హింస, అశాంతి చోటుచేసుకుంటున్నాయి. నిరసనకారులపై పాక్ భద్రతా బలగాలు దాడులకు పాల్పడటం, మీడియాపై ఉక్కుపాదం మోపడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) వంటి అంతర్జాతీయ సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. మానవ హక్కుల ఉల్లంఘనలపై వెంటనే దర్యాప్తు జరపాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.
రావల్ కోట్‌లో నిరసనకారులపై భద్రతా బలగాలు విచక్షణారహితంగా వ్యవహరించాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపించింది. ఈ ఘటనలపై స్వతంత్ర విచారణ జరిపించాలని, నిలిపివేసిన ఇంటర్నెట్, మొబైల్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని కోరింది. స్వతంత్ర పరిశీలకులను, మీడియాను ఆ ప్రాంతంలోకి అనుమతించాలని డిమాండ్ చేసింది. పీవోకేలో పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణిచివేస్తున్నారని సీపీజే ఆరోపించింది. ఆగస్టు 1న ఇస్లామాబాద్‌లో జర్నలిస్టులు రాజీ తాహిర్, మహమ్మద్ సైఫ్‌లను పోలీసు దుస్తుల్లో ఉన్న వ్యక్తులు అపహరించారని, వారి ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని తెలిపింది. మరో జర్నలిస్ట్ రాజా ఇక్రామ్‌ను నిర్బంధించి, ఆ తర్వాత విడుదల చేశారని పేర్కొంది. జర్నలిస్టులను అక్రమంగా నిర్బంధిస్తే తక్షణమే విడుదల చేయాలని పాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

## - 25 టన్నులకు పైగా సరుకు స్వాధీనం

**మొదటిపేజీ తరువాయి..**
భాగ్యనగరంలో కల్తీ మసాలా తయారీ కేంద్రాలే లక్ష్యంగా H-FAST (Hyderabad Food Adulteration Surveillance Team) బృందాలు మెరుపు దాడులు నిర్వహించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సోదాల్లో 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనిఖీల్లో వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలా దినుసుల్లో తీవ్రస్థాయిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించామని సజ్జనార్ తెలిపారు. ఆకర్షణీయమైన మెరుపు, రంగు కోసం ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. దాడుల సందర్భంగా సుమారు 89 టన్నుల ముడి పదార్థాలను సీజ్ చేసి, నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామని తెలిపారు. కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి రసాయనాలతో కూడిన కల్తీ మసాలాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు, జీర్ణక్రియ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. H-FAST బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 ప్రాంతాల్లో సోదాలు చేసి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని సీజ్ చేశామని వెల్లడించారు. నగరంలో కల్తీ ఆహారంపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# అక్కడకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారు?

## - మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..** బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్




విమర్శించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముగ్గురు స్నేహితులు.. ఒకే పుట్టినరోజు..
# ఒకేసారి 'టీజీఎస్ఆర్టీసీ' ఉద్యోగాలు!






**తలకొండపల్లి, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
వాళ్లు చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన ప్రాణస్నేహితులు. ఒకే ఊరు, ఒకే ఊపిరిగా సాగిన వారి బంధంలో మరో అరుదైన అద్భుతం చోటుచేసుకుంది.ముగ్గురి పుట్టినరోజు ఒక్కటే కాగా.. ఇప్పుడు ముగ్గురికీ ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో వెలుగుచూసిన ఈ వింతైన, అరుదైన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.గ్రామానికి చెందిన నిదురం చెన్నయ్య యాదవ్, ఉర్సు శివ, బొమ్మ శ్రీశైలం గౌడ్ చిన్నప్పటి నుంచి ప్రాణస్నేహితులు. ఒకే డేట్ ఆఫ్ బర్త్‌తో జన్మించిన వీరిని అదృష్టం కూడా ఒకేలా వరించింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) ఇటీవల నిర్వహించిన డ్రైవర్ల నియామకాల్లో ఈ ముగ్గురు స్నేహితులు డ్రైవర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు బాల్య మిత్రులు, అది కూడా ఒకే రోజు పుట్టిన వారు కలిసికట్టుగా ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో చంద్రధన గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఒకేసారి ముగ్గురికి ఉద్యోగాలు రావడంతో గ్రామస్తులు,స్నేహితులు,బంధువులు వారిని ఘనంగా సత్కరిస్తూ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## పండితాపురం, కామేపల్లి శాఖా గ్రంథాలయాలను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ -ఎం.డి. ఖాదర్ బాబా





**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ తో కలిసి మంగళవారం కామేపల్లి మండలంలోని పండితాపురం, కామేపల్లి శాఖా గ్రంథాలయాలను సందర్శించి భవనాల పరిస్థితి, గ్రంథాలయ నిర్వహణ, పాఠకులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. పండితాపురం శాఖా గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉండటంతో తాత్కాలిక భవనంలో గ్రంథాలయాన్ని కొనసాగించి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. కామేపల్లి శాఖా గ్రంథాలయ భవనం కూడా శిథిలావస్థలో ఉండటంతో గ్రంథాలయాన్ని తాత్కాలికంగా వేరే భవనానికి మార్చి నిర్వహించడంతో పాటు నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను "రీడర్స్ ఆన్ డిమాండ్" విధానంలో కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. విద్యార్థులు ఆ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ , సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్ , గ్రంథపాలకులు ఎం. నవీన్ కుమార్ , కార్యాలయ సిబ్బంది భాస్కర్ , పార్ట్‌టైమ్ వర్కర్ రమేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# కారేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
కారేపల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. సర్కల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. రౌడీ షీటర్లపై దృష్టి పెట్టాలని, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ సాగర్, ఎస్సై గోపి పాల్గొన్నారు.

## సదాశివపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఊరేగింపు
### –పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
ఆషాఢ మాసం సందర్భంగా సదాశివపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.సంప్రదాయ బద్ధంగా సాగిన బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, అమ్మవారి వేషధారణలు, డప్పు చప్పుళ్లు, అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా, యువత ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి గౌడ సంఘం నాయకులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులను, స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ , పట్టణ కార్యదర్శి వీరేశం ,చింత సాయినాథ్,కౌన్సిలర్ ఫణి కృష్ణ ,చెన్నాకర్, అశోక్ గౌడ్, కలీం పటేల్, పెద్ద గౌడ్, సంక్షేగౌడ్, పాలనేత్ర గౌడ్, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ -రోహిత్ రాజు



**ఖమ్మం,ఆగస్టు 3, నేటి శుభోదయ**
తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు-2026 స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆగస్టు నెల పొడవునా సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు వంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు."సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు, ఆలోచించు, నిజం నిర్ధారించు, సైబర్ భద్రత పెంచు" అనే మూడు అంశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా 05.08.2026 నుంచి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, సాధారణ ప్రజల భాగస్వామ్యంతో నెల పొడవునా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షితమైన, సైబర్ స్వతంత్ర తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, సైబర్ సెల్ ఎస్సై జుబేదా బేగం సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌కు శ్రీకారం



**ఖమ్మం, రఘునాథ పాలెం,ఆగస్టు 3, నేటి శుభోదయ :** రఘునాథ పాలెం మండలంలోని మంచుకొండ గ్రామంలో రైతు వల్లభనేని రమేశ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఉద్యాన అధికారి జి. నగేష్ ప్రారంభించారు. రైతు పొలంలో 17 ఎకరాల విస్తీర్ణంలో 969 ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు కల్పిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ రావు, చంద్రశేఖర్, పలువురు రైతులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంఘం నేత నల్లమల ను పరామర్శించిన తుమ్మల



**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ :** గత నెలలో తీవ్రమైన గుండె దడ కారణంగా హైదరాబాద్ హోలిస్టిక్ ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న జాతీయ రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు ను మంగళవారం ఖమ్మం జయనగర్ కాలనీ లోని తన స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు పరామర్శించడం జరిగింది.దేశం లోనే తొలి సారిగా ఫల్సు ఫీల్డ్ అబ్లేషన్ సాంకేతికత తో పాటు ఆధునిక 3 డి మ్యాపింగ్ గైడెడ్ ఎలక్ట్రోఫిజియాలజీ విధానం ద్వారా నల్లమల కు చికిత్స చేయడం జరిగింది.చికిత్స జరిగి కోలుకుంటున్న నల్లమలను తుమ్మల తో పాటు వచ్చి పరామర్శించిన సుడా చైర్మన్ దుర్గాప్రసాదు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ భాబా , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర రావు,మలీదు మనీషు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏడుకొండలు, మందడపు భాస్కర్, గుర్రం రవీంద్ర తదితరులందరికి తను కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హర్యాలి తీజ్







**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ :** రంజాన్, క్రిస్మస్,బతుకమ్మ పండగల లాగా ఎలాగ అయితే బట్టలు పెడుతున్నారో ఆలాగే హార్యాలీ తీజ్ సందర్భంగా మా వేషధారణను రక్షించడం కోసం మా ఆడపిల్లలకు మా లంబాడీ వేషధారణకు సంబంధించిన అద్దాల డ్రెస్ ను ప్రభుత్వం పంపిణీ చేయాలి అని నంగారా బేరి లంబాడీల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్ తెలిపారు. శ్రావణ మాస మొదటి శుక్రవారం శుక్ల పక్షం(చాందిని రాత్) లో రోజు నా గోధుమలు తెచ్చుకొని నానా పెట్టీ శనివారం రోజున బుట్టలలో గోధుమలు వేసి డాక్లో మీద పెడతారు దీనిని తీజ్ బోయేరో అంటారు.అలాగే తదుపరి ఆదివారం రోజున కడావ్ తీజ్ చేస్తారు. ఆ రోజున మ్యారామ భవానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ కు నైవేద్యం చేసి భోగ్ కార్యక్రమం తండా పెద్దల ఆధ్వర్యం లో చేస్తారు. ఆ రోజు సాయంత్రం నుండి 9వ రోజు మొదలు అవుతుంది. కాబట్టి తీజ్ నిమజ్జన కార్యక్రమము మొదలు పెట్టి ముగిస్తారు. నిమజ్జనం రోజున అడపడుచులలో సాక్షాత్ మ్యారామ భవానీ ను చూసుకొని వరుసకు చెల్లెలు అక్కల కాళ్ళు కడిగి వారి నుండి ఆశీర్వాదములు అన్నలు తమ్ములు తీసుకుంటారు.ఈ విధముగా ఈ మహోత్సవం ఘనంగా 9 రోజులు గోర్ బంజారా వివాహం కాని అమ్మాయిలు చేసే అతి పవిత్రము అయిన పండగ.గిరిజన లంబాడీలు అత్యధికంగా ఉన్న తెలంగాణలో ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటిస్తూ అధికారికంగా ఈ ఉత్సవాన్ని జరుపవలెను, గిరిజన లంబాడీల తీజ్ మహోత్సవం సందర్భంగా ఆగస్టు 24 న సెలవు ప్రకటించాలి. అలాగే 2027 రాష్ట్ర స్థాయి క్యాలండర్ లో సెలవుల జాబితాలో చేర్చాలి.ఈ సంవత్సరం ఆగస్టు 12 న అమావాస్య ఉంది కాబట్టి దాని తదనంతరం వచ్చే శుక్రవారం 14 వ తారుకున తీజ్ బోయేరో ఉత్సాహం చేయాలని అలాగే కొన్ని చోట్ల చుటో కడావ్ చేస్తారు కావున వారు 23 వ తారీకు ఆదివారం రోజున చేసుకోవాలని కోరుతున్నాం అని తెలిపారు.

## నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ విడుదలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం : డా. కొప్పుల రాజశేఖర్



**వికారాబాద్, ఆగస్టు 3, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించే వరకు నిరుద్యోగుల తరఫున పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే నిరాహార దీక్షలు సహా ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగి వేణు కుమార్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరమని కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తన సూసైడ్ నోట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు చేరాలని వేణు కుమార్ కోరిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ త్మహ త్యాయ త్నం అనంతరం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేణు కుమార్‌ను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావుతో కలిసి పరామర్శించిన కొప్పుల రాజశేఖర్ రెడ్డి, అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. నిరుద్యోగ యువత తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇందుకు 45 రోజుల గడువు విధిస్తున్నామని తెలిపారు. ఆలోపు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. వేణు కుమార్ ఇచ్చిన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్ల సాధనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

## వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సిపి ఎం సిపిఐ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు ధర్నా

- ఆన్లైన్ బిల్లు ద్వారానీటి పన్నులు వసూలుచేయాలి
- కమిషనర్ కు వినతి పత్రం . అందించిన కౌన్సిలర్లు





**వైరా, ఆగస్టు 3, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో గత కొంత కాలంగా వసూలు చేస్తున్న మంచినీటి పన్నుల బకాయిలు ఎలాంటి తీర్మానం లేకుండా సిబ్బంది వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ వెంటనే నిలిపివేయాలని మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు కౌన్సిలర్లు ధర్నా నిర్వహించారు. బి ఆర్ఎస్ సిపిఐ సిపిఎం కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి తిరుపతి శివకుమారి చిలక చిన్న కోటయ్య కిన్నెర కృష్ణ నల్లమోతు శైలజ మాది నేని సునీత ధర్నాలు పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున రావుబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది మూడు సంవత్సరాల బిల్లును ఒకేసారి వసూలు చేస్తున్నారని మున్సిపల్ సిబ్బంది దీనికి నిరసంగా మున్సిపాలిటీ ముందు ముందుధర్నాని ర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే నీటి పన్నుల నిలిపివేయాలని కమిషనర్ కు వినతిపత్రం ద్వారా అందజేశారు. ఎలాంటి ఆన్లైన్ బిల్లులు లేకుండా కేవలం ఆఫ్ లైన్ బిల్లుల ద్వారా బిల్లులు వసూలు చేయటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అనంతరం కమిషనర్ గతంలో ఆఫ్లైన్ ద్వారా వసూలు చేసిన పుస్తకాలను వారికి వివరణాత్మకంగా వారి ముందు ఉంచారు. మా ముందు ఉంచిన సమస్యను సానుకూలంగా నిబంధనల ప్రకారం .పరిశీలిస్తామని తాత్కాలి కంగా అపుతామని వారికి కమిషనర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుఅప్పం సురేష్ మాజీ అధ్యక్షులు మద్దెల రవి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అభివృద్ధే లక్ష్యం.. రాజకీయాలకు అతీతంగా ముందుకెళ్తాం : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్,ఆగస్టు 3, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మోమిన్‌పేట మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం, శాఖల వారీగా సమస్యలు, పెండింగ్ పనుల వివరాలతో హాజరుకావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు ఫోన్ చేసినప్పుడు తప్పనిసరిగా స్పందించి వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తోందని, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లు, ప్రతి మండలంలో పబ్లిక్ స్కూల్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, గ్రామాల నుంచి బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు వివరించారు.ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించే చర్యల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, నీటి పొదుపుపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన కోసం ప్రారంభమైన ఉపాధి హామీ పథకం గ్రామాల అభివృద్ధికి కీలకంగా మారిందని పేర్కొన్నారు. రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించేందుకు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నీటిని జిల్లాకు తీసుకురావాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని, జిల్లాకు సాగు, తాగునీరు అందేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్పంచులు, వార్డు సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, పాత భవనాలు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జడ్పీ సీఈఓ సుధీర్, తహసీల్దార్ మున్నేర్ అహమ్మద్, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యన్.యస్.పి క్యాంప్‌లోని బాలుర సంక్షేమ హాస్టళ్లకు కాంపౌండ్ వాల్ నిర్మించాలి

- **యు యస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా**




**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ :** ఖమ్మం నగరం ఎన్ఎస్ పి క్యాంప్ ప్రాంగణంలో ఉన్న మూడు ప్రభుత్వ బాలుర సంక్షేమ హాస్టళ్లకు వెంటనే రక్షణగా పహారీ గోడలు (కాంపౌండ్ వాల్స్) నిర్మించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నాయకులు బొట్ల సాగర్ డిమాండ్ చేశారు.మంగళవారం హాస్టళ్ల ప్రాంగణాన్ని సందర్శించి ధర్నా చేయటం జరిగింది అనంతరం బొట్ల సాగర్ మాట్లాడుతూ ఎన్ఎస్ పి క్యాంప్‌లో వెనుకబడిన, పేద విద్యార్థులు చదువుకునే మూడు బాలుర హాస్టళ్లు పక్కపక్కనే ఉన్నప్పటికీ, వాటికి సరైన రక్షణ గోడలు లేకపోవడం శోచనీయమన్నారు. కాంపౌండ్ వాల్స్ లేకపోవడం వల్ల హాస్టల్ ప్రాంగణంలోకి అపరిచిత వ్యక్తులు రావడం విద్యార్థులు బయటకి వెళ్లే అవకాశాలు ఉండడం పాములు వచ్చే అవకాశాలు ఉన్నందున విద్యార్థుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో విద్యార్థుల భద్రత ప్రశ్నర్థకంగా మారిందని, హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా తయారై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, నిధులు మంజూరు చేసి మూడు హాస్టళ్లకు కలిపి తక్షణమే పహారీ గోడలను నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో యుఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు, నిఖిల్,అస్లాం, అఫ్రోజ్,మనోజ్, చిన్ను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు -నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 3, నేటి శుభోదయ :** సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ గుడిని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి పట్టణంలో జరిగిన గౌండ్ల కులస్థుల బోనాల వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, గౌర్రె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహారం బండి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ జోగిని నిషా క్రాంతి బోనం ఎత్తుకుని ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ చక్రవర్తి గౌడ్ , సురేందర్ గౌడ్, నక్క నాగరాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫని, కిరణ్, శ్రీకాంత్ , మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి

## : ఎంఎస్పి జాతీయ నేత ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ

**వరంగల్,ఆగస్టు 3, నేటి శుభోదయ :**
ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,అనుబంధ విభాగాల జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 09 సెప్టెంబర్ న వరంగల్ లో నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో భాగంగా ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ నద్దునూరి రఘు కుమార్ మాదిగ సభ అధ్యక్షతన ముఖ్య అతిధిగా ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ విచ్చేసి మాట్లాడుతూ..గత మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని ఆయన తెలిపారు.ఈ దేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని సూచించారు.రాజకీయ చైతన్యాన్ని స్పృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా మాజీ అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి. కో ఇంచార్జీలు అర్షం సుధాకర్ మాదిగ వేల్పుల గణేష్ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొమ్ముల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలుకటి అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు ఎలకటి బాలరాజు ఎంఆర్పిఎస్ నాయకుడు అర్షం రాజుకర్ మాదిగ,అర్షం విక్రమ్ మాదిగ,అర్షం సతీష్ మాదిగ,అర్షం ప్రశాంత్ మాదిగ,నాగారపు మొగిలి మాదిగ నదునూరి రాజు మాదిగ,అర్షం రంజిత్ మాదిగ, కొడపాక రాజు మాదిగ,అర్షం కళ్యాణ్ మాదిగ,కలకోటి రాజేష్ మాదిగ,అర్షం బిక్షపతి మాదిగ,అర్షం పవన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు..



# ఆయిల్ పామ్ తోటల -సందర్శన

- **ఆయిల్ పాము రైతులకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం**
- **మండల వ్యవసాయ అధికారి అనూష**

**ముత్తారం,ఆగస్టు 3, నేటి శుభోదయ :** ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా రైతులు నిరంతర ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల తోటలను మంగళవారం అనూష క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిగా పెరిగే ప్రారంభ సంవత్సరాల్లో ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది,పెసర,మినుము వంటి పప్పుధాన్య,పంటలు,నువ్వులు,పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలతో పాటు,కూరగాయ పంటలను అంతర పంటలుగా సాగు చేయడం వల్ల రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు,డ్రిప్ ఇరిగేషన్ లపై ప్రభుత్వం రాయితీలు అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఆయిల్ పామ్ సాగు,అంతర పంటల ఎంపిక,సాంకేతిక సూచనల కోసం రైతులు వ్యవసాయ శాఖ లేదా ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శశిధర్,మనీషా,రైతులు పాల్గొన్నారు.



# కేయూ డిగ్రీ ఫలితాలలో కవిత విద్యార్థుల విజయకేతనం








**ఖమ్మం, ఆగస్టు 3, నేటి శుభోదయ:**
స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు నిన్న కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించిన 2 మరియు 4 సెమిస్టర్ ఫలితాలలో బీఎస్సీ లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ విభాగంలో కె. అంజలి 9.09(బిటి జెడ్ సి) మరియు బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో బి. ఉమా వైష్ణవి 9.09(ఎం ఎస్ డిఎస్), ఆర్. శైలజ 9.05 (ఎంపిసిఎస్)బీకాం విభాగంలో ఎండి. షాదాబ్ 8.56 మరియు ఎన్. నవ్య శ్రీ 8.43 బిసిఏ విభాగంలో డి. మేఘన 8.43లు అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పి ఉషా కిరణ్ కుమార్ తెలియజేశారు. వీరితోపాటు సుమారు 800 మంది పైగా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల నుండి అవుట్ స్టాండింగ్ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కవితా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ రాధాకృష్ణమూర్తి పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రోజా రాణి కళాశాల, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా జి పవన్ కుమార్, బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు

- **ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పునరుద్ఘాటన**



**వైరా, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై పాలకవర్గం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 45 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు మంజూరైన నిధులతో మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపడుతామని అన్నారు మున్సిపల్ పాలకవర్గంమున్సిపాలిటీనిరాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయాలని కోరారు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో వైరా మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అప్పటి ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు మొండి గోడలుగా మిగిలిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు రాష్టంలో మున్సిపాలిటీలు అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాంగ్రెస్ మెడికల్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ విద్యుత్ ఆర్ అండ్ బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంద సత్యానందంకు ఘన నివాళులు అర్పించిన మాజీ జెడ్పీటీసీ -బానోతు కొండ





**బోనకల్, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
ప్రముఖ యువ విలేఖరి, సీపీఎం పార్టీ నాయకుడు మంద సత్యానందం ఆకస్మిక మరణం పట్ల మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ , బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బోనకల్ మండలం గోవిందపురం గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ, మంద సత్యానందం సమాజ సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలిచిన నిబద్ధత కలిగిన విలేఖరి, ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన మరణం జర్నలిస్టు రంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.మంద సత్యానందం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు పుల్లారావు మరియు ఆ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైరా గాంధీ చౌక్ లో అన్ని సౌకర్యాలతో ఆధునిక పార్క్ ఏర్పాటు చేస్తాం

- **వైరా గాంధీ చౌక్ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**



**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పరిధిలో వున్న గాంధీ చౌక్‌లో గాంధీజీ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న గాంధీ పార్క్ అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కౌన్సిలర్ మాదినేని సునీత ఏఈ శ్రీమన్య పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, గాంధీ పార్క్ అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరలో అందుబాటులోకి తేవాల నిఅధికారులకుతెలిపారు గాంధీ జయంతి వరకు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విశ్రాంతి తీసుకునేలా అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక పార్కును అందుబాటులోకి తె చ్చే విధంగా యుద్ధ ప్రాతిపదిక పైన పనులు ప్రారంభిస్తామని ఆమెపేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు, విద్యుత్ లైట్లు అందజేసిన కట్టా స్వరూపరాణి



**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రానికి వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి తన సొంత ఖర్చులతో కుర్చీలు, విద్యుత్ బల్బులు మరియు లైట్లు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కట్ట స్వరూప రాణి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సమయంలో అక్కడ చిన్నారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించామని, వెంటనే స్పందించి అవసరమైన కుర్చీలు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మార్క్ 'యూత్ డిక్లరేషన్' నిరుద్యోగుల పాలిట 'మరణ శాసనం'గా మారింది : బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ధ్వజం




**ఖమ్మం, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగులను నమ్మిస్తూ, మోసం చేస్తోందని, ఎన్నికల ముందు వారు ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' ఈరోజు నిరుపయోగంగా (యుస్‌లెస్) మారి నిరుద్యోగుల పాలిట మరణ శాసనంగా పరిణమించిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మధిర నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగి, ఉద్యోగం రాక తీవ్ర మనస్తాపంతో సూసైడ్ యత్నం చేసిన గడ్డం వేణు గౌడ్‌ను పరామర్శించిన అనంతరం, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం "తెలంగాణ భవన్"లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

–వేణు గౌడ్ ఆవేదన రాష్ట్ర నిరుద్యోగుల గుండెకోత
ఏళ్ల తరబడి ప్రిపేర్ అవుతున్నా సరైన జాబ్ క్యాలెండర్ లేకపోవడం, ఉద్యోగాలు రాకపోవడంతో తన పేదరికాన్ని జయించలేక, కుటుంబాన్ని కాపాడుకోలేక తీవ్ర నిరాశా నిస్పృహలతో గడ్డం వేణు గౌడ్ సూసైడ్ కమిట్ చేసుకోవడం అత్యంత బాధాకరమని రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వేణు రాసిన మూడు పేజీల సూసైడ్ నోట్ కేవలం అతని ఒక్కడి ఆవేదన కాదని, తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగుల గుండెల్లో మండుతున్న ఆక్రోశమని స్పష్టం చేశారు. ప్రభుత్వం భయపడి ఆ సూసైడ్ నోట్‌లోని పుటలను బయటకు రాకుండా తొక్కుతోందని, చివరకు ప్రేమ వ్యవహారమని చిత్రించి తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తోందని మండిపడ్డారు.

–గ్యారెంటీ కార్డులకు వారంటీ లేదు, హామీలన్నీ నీటిమూటలే
ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, యూత్ డిక్లరేషన్ అంటూ ఊరూరా తిరిగి బాండ్ పేపర్లు పంచిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిలు ఇప్పుడు ఆ హామీలను గాలికొదిలేశారని విమర్శించారు.ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏవయ్యాయి?మెగా డిఎస్సీ జాడ ఏది?జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, జీవో 46 రద్దు హామీలు ఏమయ్యాయి?బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫీజుల పేరిట విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, నేడు కానిస్టేబుల్, ఎస్ఐ అప్లికేషన్లకు రూ. 1000 నుండి రూ. 1500 వరకు వసూలు చేస్తూ నిరుద్యోగుల రక్తాన్ని పిండుకుంటున్నారని ఆరోపించారు.

–కమిషన్ల ప్రభుత్వం, పేదలకు అందని ఇండ్లు ప్రభుత్వానికి కమిషన్లు వచ్చే బిల్లులు, కాంట్రాక్టులపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వడంపై లేదని రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు.రాష్ట్ర హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత జిల్లాలోనే అత్యంత పేద కుటుంబానికి చెందిన వేణుకు కనీసం ఇల్లు కూడా మంజూరు కాలేదని, కేవలం సొంత పార్టీ వారికే ఇండ్లు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు.––– నిరుద్యోగులకు అండగా బీఆర్ఎస్, కేటీఆర్ భరోసాకష్టాల్లో ఉన్న వేణును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు నేరుగా ఫోన్లో పరామర్శించి, ధైర్యం చెప్పారని తెలిపారు. నిరుద్యోగులెవ్వరూ ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఉద్యోగ కల్పన, జాబ్ క్యాలెండర్ సాధించే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడుతుందని కేటీఆర్ భరోసానిచ్చారని పేర్కొన్నారు.

–"రగులుతుంది నిరుద్యోగి కాగడా, విప్లవమై ఎగిసిపడుతుంది ప్రభుత్వ గుండెల నిండా!" —— (గడ్డం వేణు గౌడ్ రాసిన కవిత నుండి..)ఆస్పత్రి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి వేణును డిశ్చార్జ్ చేయించే కుట్ర ఆపాలని, అతనికి హైదరాబాద్‌లో అత్యుత్తమ వైద్యం అందించాలని, తక్షణ సాయంగా రూ. 5 లక్షలు ప్రకటించాలని, వేణు పేద కుటుంబానికి తక్షణమే పక్కా ఇల్లు మంజూరు చేయాలని, కేవలం 7,000 పోస్టులకే పరిమితం చేయకుండా, ఖాళీగా ఉన్న 19,000 పోస్టులకు నోటిఫికేషన్ సవరించాలని, కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు వయోపరిమితి సడలించాలని, ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఉత్తరాదిలో వచ్చిన 'జెన్ జీ' ఉద్యమంలా తెలంగాణలో కూడా నిరుద్యోగుల సునామీ రాబోతోందని, ఇదే ఖమ్మం జిల్లా నుండే కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి ఈ నిరుద్యోగుల ఆగ్రహమే మరణశాసనం అవుతుందని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశం లో నాయకులు గూడా సంజీవ్ రెడ్డి, బలుసు మురళీకృష్ణ, మద్దెల విజయ కుమార్, ఈదుల రాజేష్, షారుక్, జడల కళ్యాణ్, సాయిదీప్, సాయి ప్రసాద్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాళ్ల రామడుగు కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా -పెల్లి రాజేశ్వర్ ఎన్నిక



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 04, నేటి శుభోదయ :**
నిజామాబాద్ రూరల్ శాసనసభ్యుల (ఎమ్మెల్యే) గారి ఆదేశాల మేరకు తాళ్ల రామడుగు గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా పెల్లి రాజేశ్వర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు పెండ్లి రాజేశ్వర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు . తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే గారికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్‌లు నూతన అధ్యక్షుడు పెండ్లి రాజేశ్వర్ ను శాలువా కప్పి సన్మానించారు ఈ ఎన్నిక కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బాకారం రవి, కుందేళ్ళ శ్రీనివాస్,ఆవుల కిష్టయ్య, శశికిరణ్ వర్మ గౌడ్, నాయకులు కోగురు సాయిలు, బండారి నరేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ స్థాయి నుండి ప్రజాప్రతినిధిగా.. మంచికంటి ప్రశాంత్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 04, నేటి శుభోదయ :**
నిజాయితీ, సేవానిరతి ఉంటే రూపాయి ఖర్చు లేకుండా కూడా ప్రజల గుండెల్లో చోటు సంపాదించవచ్చని నిరూపించిన నిజమైన ప్రజా నాయకుడు మన మంచికంటి ప్రశాంత్" అని పలువురు కొనియాడారు. ధర్పల్లి 6వ వార్డు మెంబర్ శ్రీ మంచికంటి ప్రశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయితీ కార్మికులకు పళ్లు స్వీట్లు పంచడం జరిగింది ఆయనకు అభిమానులు, వార్డు ప్రజలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సామాన్య ఆటో డ్రైవర్‌గా జీవితాన్ని ప్రారంభించిన ప్రశాంత్, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ధనబలం, మద్య బలం ఉపయోగించకుండా, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా కేవలం తన నిజాయితీ, ప్రజాబలంతోనే 6వ వార్డు మెంబర్‌గా చారిత్రాత్మక విజయం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న ఆయనకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని, ఆయన కుటుంబం ఎల్లప్పుడూ క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, చక్రపాణి, సామెందర్, శేఖర్, వార్డు మెంబెర్ మహేష్ తదితరులు ప్రశాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు

## మా బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకొనే ప్రసక్తి లేదు : బీఆర్ఎస్ పార్టీ టౌన్ నాయకులు సురేష్

**ఖమ్మం,ఆగస్టు 4, నేటి శుభోదయ :** గోపాలపురం లో బీఆర్ఎస్ పార్టీ టౌన్ నాయకులు సురేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు . కేటీఆర్ , పువ్వడా, తాతా మధు , నామా నాగేశ్వరరావు గురుంచి ఒక వ్యక్తి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడు . అతను ఏ పార్టీలో ఉన్నాడు అతనికి తెలియదు . అజయ్ కుమార్ అనే స్థాయి అతనికి ఉందా ? వార్డ్ మెంబర్ గా పోటీ చేస్తే 10 ఓట్లు కూడా రావు . జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన అజయ్ కుమార్ గురించి మాట్లాడుతూ నాలుగు కోస్తా అంటున్నాడు . వాడి స్థాయి ఏంది వాడి బతుకేంది . పూణే నుంచి క్రెడిట్ కార్డులు తీసుకు వచ్చిన బతుకుతున్న చరిత్ర అతనిది . మరొకసారి అజయ్ కుమార్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి . నీ బతుకు అజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి నీదా ? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి పోయే వాడివి నువ్వు నీ స్థాయికి తగ్గట్టు మాట్లాడు . పరిధి దాటితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం . నీ చరిత్ర అంతా తెలుసు. బిడ్డ బజార్లో కూడా తిరగవు జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది అని బిఆర్ఎస్ టౌన్ బిసి నాయకులు వీరేందర్ గౌడ్ తెలిపారు. పువ్వడా పై ఒక వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేశాడు . 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన పువ్వాడ కుటుంబం పై ఇటువంటి వ్యాఖ్యలు చేయటం తీవ్రంగా ఖండిస్తున్నాం . ఏ పార్టీలో ఉంటే ఆ గొడుగు పట్టే అతను ఏ పదవి ఉందని మా నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు . మరొకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే రోడ్లమీద కూడా తిరిగే పరిస్థితి ఉండదు . ఆంధ్ర నుంచి వచ్చిన వ్యక్తి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి . నీ స్థాయి ఏంది, నీ హోదా



ఏందీ గుర్తుపెట్టుకుని మాట్లాడు . మరొకసారి రిపీట్ అవుతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం . ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటే దాని గురించి మాట్లాడిన అజయ్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తావా ? పువ్వడా కుటుంబం ప్రజాసేవకే అంకితం . నీ చరిత్ర ఏందిరా నువ్వు ఎక్కడ నుంచి వచ్చావు . ఎక్కడికి వస్తే నాలుక కొస్తావో చెప్పు అక్కడికి వస్తాం . నీలాంటి బడ్డ వల్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న పేరు కూడా పోతుంది . బీఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని హెచ్చరిస్తున్నాం . మరొకసారి రిపీట్ అవుతే తీవ్ర పరిణామాలు ఉంటాయి బోడిపూడి రాజా జాగ్రత్త . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు వాంకుడోత్ సురేష్ నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నగర నాయకులు కందాల వీరేందర్ గౌడ్ , వడ్రనపు శ్రీనివాస్, పమ్మి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు , షేక్ పాషా , పరిమళ ప్రవీణ్ , గండమాల సందీప్ తదితరులు పాల్గొన్నారు .

## శీనన్న ఆత్మీయ భరోసా, ఆపదలో అభయహస్తం



**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయి తీరని శోకంలో ఉన్న 45 నిరుపేద కుటుంబాలకు 'శీనన్న ఆత్మీయ భరోసా' కొండంత అండగా నిలిచింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన బాధిత కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.4,50,000 ఆర్థిక సాయాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో తమను ఆర్థికంగా ఆదుకున్న మంత్రి పొంగులేటికి, పీఎస్ఆర్ ట్రస్ట్‌కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ స్థలం కొందరి గుప్పెట్లో..!




- **మధురానగర్ క్రీడా ప్రాంగణం నిర్లక్ష్యానికి బలి**
- **ఆక్రమణలు.. వ్యర్థాల కుప్పలు.. నిల్వ నీటితో ప్రజలకు ఇబ్బందులు**
- **అభివృద్ధి చేయాలని అధికారులకు కాలనీవాసుల అల్టిమేటం**

**మల్కాజిగిరి , ఆగస్టు 4, నేటి శుభోదయ :** ప్రజల ఆరోగ్యం, క్రీడల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలం కొద్దిమంది ఆధిపత్యానికి కేంద్రంగా మారిందని మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధి లోని మధురానగర్ కాలనీవాసులు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పార్కు, తెలంగాణ క్రీడా ప్రాంగణం పేరుతో ఉన్న స్థలం దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ప్రభుత్వ ఆస్తి ప్రజలకు కాకుండా కొద్దిమంది ప్రయోజనాలకు పరిమితమైందని ఆరోపించారు.కాలనీవాసి విజయ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గ్రౌండ్ వద్ద జీహెచ్ఎంసీ బోర్డులు మాత్రమే ఉన్నాయని, అభివృద్ధి పనులు మాత్రం కనిపించడం లేదన్నారు. వందలాది కుటుంబాలకు ఉపయోగపడాల్సిన ఈ స్థలంలో వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆటస్థలాలు, యువతకు క్రీడా వేదికలు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్వయంప్రకటిత కాలనీ కమిటీ సభ్యులు అభివృద్ధిని అ డ్డుకుంటున్నార ని ఆరోపించారు.గ్రౌండ్‌కు రక్షణ గోడలు లేకపోవడంతో లారీలు, వాణిజ్య వాహనాలు, ఆటోల పార్కింగ్ కేంద్రంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు. నిర్మాణ వ్యర్థాలు, రాళ్ల దిబ్బలు పేరుకుపోవడంతో ప్రభుత్వ స్థలం చెత్తకుప్పలా మారిందన్నారు. అసమతలంగా ఉన్న ప్రాంగణంలో స్వల్ప వర్షానికే నీరు నిలిచి బురదమయంగా మారుతుండటంతో దోమల వ్యాప్తి పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల కాలనీల్లో వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వస్తుండగా మధురానగర్ ప్రజలు మాత్రం కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గ్రౌండ్‌లో నిలిపిన వాహనాలను వెంటనే తొలగించి, నిర్మాణ వ్యర్థాలు, రాళ్ల దిబ్బలను తొలగించి స్థలాన్ని సమతలం చేయాలని డిమాండ్ చేశారు. వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, పిల్లలకు ఆటస్థలాలు, యువతకు క్రీడా వేదికలను అభివృద్ధి చేయాలని కోరారు.మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ స్వయంగా స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ ఆస్తిని ప్రజలకు తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని, జీహెచ్ఎంసీ పార్కు, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని తక్షణమే అభివృద్ధి చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. సమస్యపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా గ్రామ సభ నిర్వహణ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 04, నేటి శుభోదయ :** సిరికొండ మండలం ఉస్సేన్ నగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాలక వర్గం మంగళ వారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రధాన అంశాలు: ఇంకుడు గుంతల నిర్మాణం: గ్రామంలో నీటి నిల్వలను పెంచేందుకు ఇంకుడు గుంతల (Recharge Pits) ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటి నిర్మాణంపై చర్చించారు.SIR ప్రక్రియ పూర్తి: ఎస్ ఐ ఆర్ (SIR) ప్రక్రియ గ్రామంలో 100% విజయవంతంగా పూర్తయిందని జిపిఓ అన్వేష్ వెల్లడించారు.మురికి కాలువలు & సిసి రోడ్లు: గ్రామంలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మురికి కాలువల పరిశుభ్రత, నూతన సిసి (CC) రోడ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ రావుట్ల రమేష్, పంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, గుట్కాలపై సమాచారమిస్తే రూ. 10,000 బహుమతి : చల్లగర్గ సర్పంచ్ గాదె నరేష్



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 04, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం చల్లగరిగ గ్రామంలో అక్రమంగా గుట్కా, సిగరెట్లు, మద్యం (బెల్ట్ షాపులు) విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, దీనిపై సమాచారం ఇచ్చే వారికి రూ. 10,000 నగదు బహుమతి అందజేస్తామని చల్లగర్గ గ్రామ సర్పంచ్ గాదె నరేష్ తెలిపారు.ఈ మేరకు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో అవగాహన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా మద్యం లేదా గుట్కా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా పంచాయతీకి సమాచారం అందించాలని గ్రామ ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఆర్‌టీల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు ఆశ్రమ పాఠశాల ఉద్యోగ జేఏసీ వినతి




**వికారాబాద్, 04 ఆగస్టు, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో సీఆర్‌టీలకు రూ.28,900, ఎస్‌జీటీలకు రూ.22,500 వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. అలాగే ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సమగ్ర నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రాథోడ్, ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలానికి రూ.1.37 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు



**వికారాబాద్, 04 ఆగస్టు, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి కుల్కచర్ల మండలానికి రూ.1.37 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరైనట్లు ఎంపీఓ భాస్కర్ గౌడ్ తెలిపారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ఈ నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామసభల్లో ఆమోదం పొందిన తీర్మానాల ప్రకారం నిధులను వినియోగించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు సూచించినట్లు తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి -కె. రమేష్



**మంథని/పెద్దపల్లి, ఆగస్టు-04, నేటి శుభోదయ**
పెద్దపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారి (ఏటీఓ)గా విధులు నిర్వహిస్తున్న కె. రమేష్‌కు ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించబడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై స్వల్పంగా చర్చించారు.

## వైరా పట్టణ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వీరంశెట్టి సీతారాములు మండల అధ్యక్షులుగా -చంద్రశేఖర్ రెడ్డి

**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా మెడికల్ విభాగం అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో వైరా మండల అధ్యక్షులుగా శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు,కొనిజర్ల మండల అధ్యక్షులు సవల్ల నాగేశ్వరరావు, ఏన్కూరు మండల అధ్యక్షులు స్వర్ణ శిరీష, కారేపల్లి మండల అధ్యక్షులు తోటకూర రాంబాబులను గతంలో జిల్లా నాయకత్వం ప్రకటించింది ఆగస్టు 15 తారీకు లోపు మండల పట్టణ కమిటీలను పూర్తిచేయాలని రాష్ట్ర పీసీసీ ఆదేశాను సారం ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నూతన మండల అధ్యక్షులకు వైరా పట్టణ అధ్యక్షులకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అందర్నీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో అధికారి ప్రతినిధి పమ్మి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపాటి సీతారాములు వుంద్రు శ్యామ్ బాబు దాసరి డానియల్ సైదులు తదితరులు పాల్గొన్నారు





## బీరప్ప ఆలయ స్థల వివాదంపై రాజకీయాల్లోదు..!

**షాద్నగర్, ఆగస్టు 4 , నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూక్నగర్ ప్రాంతానికి సమీపంలో వెలిసిన సీఎస్కే వెంచర్ బీరప్ప స్థల వివాదంపై రాజకీయాలతో వాస్తవాలు అన్ని పరిశీలించి అందరికి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా ఆలయాన్ని నిర్మించుకునేందుకు స్థల ఏర్పాటు జరుగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు కురువ కులస్తులు, ఇతర గ్రామ ప్రజలు మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకున్నారు. సీఎస్కే వెంచర్ లో పురాతన బీరప్ప దేవాలయం స్థల వివాదాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. సీఎస్కే యాజమాన్యం భూమి తీసుకున్న సమయంలో దానికి బదులుగా దేవాలయానికి భూమి ఇచ్చేందుకు ఒప్పుకున్నారని ఆ తర్వాత బీరప్ప దేవాలయం ఉన్న స్థలాన్ని ప్లాట్లుగా మార్చి గతంలోని విక్రయించారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కేవలం ఒక గుంట పొలం మాత్రమే అక్కడ ఉందని మిగతా స్థలం లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు బీరప్ప, శ్రీశైలం శివ, నక్కలపల్లి మల్లేష్, మహేందర్, మాసి, శ్రీను, శివ, ఎల్లన్ తదితరులు వివరించారు. ప్రస్తుతం అక్కడ కొన్ని నిర్మాణాలను తొలగించడంతో వివాదం మొదలైందని ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారితో మాట్లాడుతూ.. ఆలయాలు ఆత్మగౌరవాలని వాటికి భంగం ఎవరు కలిగించవద్దని తెలిపారు అయితే దాని గురించి పూర్తిస్థాయిలో తనకు అవగాహన లేదని వాస్త విషయాలను పూర్తిగా పరిశీలించి అక్కడ స్థలం ఉంటే తప్పకుండా అది వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఇలాంటి సమయాల్లో రాజకీయాలు చేయవద్దని రాజకీయాలు చేస్తే తాను రానని వాస్తవాలు ఇలా ఉంటే అలా న్యాయం చేద్దామని వారికి అభయం ఇచ్చారు. కొంత సమయం తీసుకుని దానిపై పూర్తిగా విచారించి ఆలయ స్థలం



కోసం పూర్తిస్థాయిలో ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ తదితరులు ఉన్నారు

## అల్లాపూర్‌లో అధ్వానంగా మారిన రోడ్లపై బండి రమేష్ ఆగ్రహం

### -E-బ్లాక్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశం.

**కూకట్‌పల్లి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్ నగర్ ప్రాంతంలో అధ్వానంగా మారిన రోడ్లను పరిశీలించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ సంబంధిత అధికారులను నిలదీశారు. ముఖ్యంగా E–బ్లాక్ రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం కావడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పాదయాత్ర సందర్భంగా గుర్తించిన సమస్యలు ఇప్పటికీ కొనసాగడం బాధాకరమన్నారు. జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా E–బ్లాక్ రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని పేర్కొన్నారు.అనంతరం కూకట్‌పల్లి జోన్ జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన బండి రమేష్, రోడ్డు పనులను మరింత ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని సూచించారు. రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు పనులు నిలిపివేయడం సమంజసం కాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకురాగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లాపూర్ వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్ష్మి , రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సత






Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బీరప్ప గుడిని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ





**షాద్నగర్, ఆగస్టు 4 , నేటి శుభోదయ :** బీరప్ప గడ్డ కురుమల హక్కు అని కురుమ జాతికి అన్యాయం జరిగితే సహించేది లేదని రాష్ట్ర కురుమ సంఘ అధ్యక్షులు ఎగ్గే మల్లేష్, షేపార్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఫరూక్నగర్ మండల పరిధి లోని బీరప్ప గడ్డ ఆలయాలను కబ్జా చేసి ధ్వంసం చేసే ప్రయత్నం చేయడంతో మంగళవారం కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీరప్ప ఆలయాన్ని కబ్జా చేసి దొంగ చాటుగా రిజిస్ట్రేషన్ చేసిన సీఎస్కె యాజమాన్యం పై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. సీఎస్కె మొండి వైఖరి వీడకపోతే వారి ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. 100 సంవత్సరాల చరిత్ర గల పురాతన ఆలయంగా బీరప్ప దేవాలయం పేరుగాంచిందని చెప్పారు. బీరప్ప ఆలయ జోలికి వస్తే ఎంతటి వారైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కురుమ సంఘ రాష్ట్ర నాయకులు బండారు నారాయణ, షేపార్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ అరుణ్, రాష్ట్ర యువత అధ్యక్షులు అరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్, రాజ్ కుమార్, రఘు, బండోని గూడా సర్పంచ్ జట్ట కుమార్, మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, కడల శ్రీశైలం, గోవిందు శేఖర్, కుర్మ సంఘ నందిగామ మండల అధ్యక్షులు జంగిలి కుమార్, సీమల రమేష్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె అజయ్, జెల్ల శంకరయ్య, ఫరూక్నగర్ కురుమ సంఘ అధ్యక్షులు బిక్షపతి, బీరయ్య, సరికొండ మల్లేష్, సరికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగవరం పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి తనిఖీసేవల నాణ్యత పెంచాలని సూచన.. సమస్యల పరిష్కారానికి హామీ





**శామీర్‌పేట, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ సూచించారు. మంగళ వారం శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆరోగ్య సేవల అమలు తీరును సమీక్షిం చారు.జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఔటప◌ేషెంట్ సేవలు, గర్భిణుల సంరక్షణ, శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, ఔషధ నిల్వలు, ప్రయోగశాల సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఫార్మసీ నిర్వహణతో పాటు ఆరోగ్య కేంద్రంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసి, ప్రతి విభాగంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బందితో సమావేశమైన డా. కె. ఆనంద్ కేంద్రంలో నెలకొన్న పరిపాలనా, మౌలిక సదుపాయాల సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, గతంలో ఇదే శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేసిన డా. కె. ఆనంద్ జిల్లా వైద్యాధికారిగా తిరిగి కేంద్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. కేంద్రంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న డా. కె. ఆనంద్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయా లని సూచించారు.

# భద్రాచలంలో స్థానిక సమస్యల పరిష్కారానికి బీజేపీ ఉద్యమం.






**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 04, నేటి శుభోదయ :** స్థానిక ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ సమావేశం మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మ నివాసంలో మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సమా వేశానికి మండల ఇన్‌చార్జ్ తాటిపాముల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో భద్రాచలం పట్టణంలో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఉద్యమాత్మకంగా పోరాటం చేయాలని నాయకులు నిర్ణయించారు.అనంతరం బీజేపీ నాయకులు అశోక్‌నగర్ కాలనీతో పాటు బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మెడిలైఫ్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను సందర్శించి దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీ, సైడ్ కాలువల పరిస్థితిని పరిశీ లించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో తక్షణమే రోడ్లు, డ్రైనేజీ, సైడ్ కాలువల నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, ములిశెట్టి రామ్మోహన్‌రావు, ఆవుల సుబ్బారావు, గోడ సత్యనారాయణ, పి.సి. కేశవ్, ముత్యాల చంద్రశేఖర్, సీహెచ్. వెంకన్న, దేవరపల్లి వెంకటేశ్వర్లు, షేర్ శ్రీనివాస్, గుమ్మాల వెంకటేశ్వర్లు, అన్నం సాయి లక్ష్మణ్, ములిశెట్టి నిఖిల్, జంపాల ప్రభాకర్, గంగుల కుర్తి రామాచారి, అన్నం హరీష్, కెల్లా అప్పారావు, బి.ఎస్. నారాయణ, కే. రామలింగేశ్వరరావు, గార్లపాటి శ్రీను తదిత రులు పాల్గొన్నారు.

# నూతన హైమాక్స్ లైట్లని ప్రారంభోత్సవం చేసిన కొత్తూర్ మాజీ ఎంపీపీ

- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన
- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా



**షాద్నగర్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజక వర్గం కొత్తూరు మండలం పరిధిలోని మక్తగూడ గ్రామంలో నూతన ఐమాక్స్ లైట్లని ప్రారంభోత్సవం చేసిన మాజీ ఎంపీపీ మధు సూదన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో వీధి దీపాలు ఉపయోగిం చడం వలన అత్యంత కాంతివ oత మైంద ని ఎంపీపీ అన్నారు రాత్రి స మ య ంలో గ్రామాలలో స్పష్టమైన దృశ్యతను అందించి ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు ప్రధాన వీధులలో ప్రధాన కూడలిలో మరియు మార్కెట్ యార్డ్ లలో ఆకర్షణీయముగా ఉంచుతా యని గ్రామాలలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామానికి ఒక క్రాంతివంతముగా కనిపిస్తుందని అన్నారు,యువకులకు,చిన్నారులకు,ప్ర జలు,వాహనదారులకు సురక్షిత ప్రయాణమే లక్ష్యమని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఉప సర్పంచ్ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు,వా హనదారులు రాత్రి సమయాల్లో సురక్షితంగా రాకపోకలు సాగించాలని ఉద్దేశంతోనే ఈ ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోకుల శ్రీరాములు,చిట్టెడి నర సింహారెడ్డి,మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచులు రాందాస్ నాయక్,కట్న రాజు,రవి నాయక్, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, రాజు గౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు,చందర్ నాయక్,రాందాస్ నాయక్,కాట్నా శ్రీను, శివలింగం,కృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దక్షిణముఖ దాసాంజనేయ స్వామిని దర్శించి కొండి

## -ఆలయచైర్మన్ చావా శ్రీనివాస రావు



**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :** జై శ్రీరామ్... జై హనుమాన్...అతిపు రాతనమైన, మహిమాన్వితమైన శ్రీ దక్షిణముఖ దాసాంజనేయ స్వామివారి ఆలయాన్ని దర్శించుకోవడం మహా పూర్వజన్మ సుకృతం. స్వామివారి సన్నిధిలో ప్రతి మంగళవారం భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని, ఆంజనేయ నామస్మరణ చేస్తే సర్వపాపాలు నశించి, ఆరోగ్యం, ఐశ్వర్యం, ధైర్యం, విజయాలు, మనశ్శాంతి మరియు సమస్త అభీష్టాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.ఆలయ అభివృద్ధి, నిత్య పూజలు, దీప, ధూప, నైవేద్యాలు మరియు ఇతర ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు మీ వంతు సహకారంగా మంత్లీ డొనేషన్ లేదా జనరల్ డొనేషన్ రూపంలో విరాళాలు అందించి స్వామివారి సేవలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.దేవాల యానికి చేసిన దానం దైవానుగ్రహానికి దారి చూపుతుంది. భక్తితో సమ ర్పించిన చిన్న కానుక కూడా స్వామివారికి అమూల్యమైనదే."ప్రతి మంగళ వారం కుటుంబసమేతంగావిచ్చేసిస్వామివారిని దర్శించుకోండి.అని శ్రీనివాస రావు తెలిపారు.మీ అందరిపై శ్రీ దక్షిణముఖ దాసాంజనేయ స్వామివారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, సర్వజనాః సుఖినో భవంతు సమస్త సన్మంగళాని భవంతు – సమస్తాభీష్ట సిద్ధిరస్తు అని ప్రార్థిస్తున్నాము.

## మహంకాళి జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానంమల్కాజ్‌గిరి ఫలారం బండి ఊరేగింపునకు హాజరు కావాలని విజ్ఞప్తి





**హైదరాబాద్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మల్కాజ్‌గిరిలో ఈ నెల 10న నిర్వహించనున్న మహంకాళి జాతర ఫలారం బండి ఊరేగింపునకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్‌గౌడ్ ఆహ్వానించారు.మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కేటీ రామారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరికి చెందిన నల్లవెల్లి కార్తీక్‌ను కేటీ రామారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అరుణ్ తేజ, నవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ తెలిసుంటే ప్రాణాలు కాపాడొచ్చు

### -మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**నేరెడ్ మెట్ , ఆగస్టు 4, నేటి శుభోదయ :** అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు లేదా శ్వాస ఆగిపోయిన బాధితుడికి సకాలంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని సెంజాన్ అంబులెన్స్ ఇండియా సీనియర్ ఫ్యాకల్టీ కలారి సంతోష్‌కుమార్ అన్నారు. మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సీపీఆర్ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన ప్రాణరక్షక నైపుణ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలు, గుండెపోటు, శ్వాస సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ చేరుకునేలోపు బాధితుడికి సీపీఆర్ అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. అనంతరం సీపీఆర్ చేసే సరైన విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, విద్యార్థులతో సాధన చేయించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు ప్రాణరక్షణకు ఉపయోగపడే జీవన నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. సమాజ సేవలో యువత ముందుండాలని ఆకాంక్షించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎడ్ల ప్రదీప్, డాక్టర్ హరిత, డాక్టర్ జి.ఎన్. జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్‌కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లిక, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మంలో హెచ్ఆర్సీసీఐ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం




**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా నూతన కార్యాలయం జిల్లా చైర్మన్ పుచ్చకాయల దేవేందర్ సెక్రెటరీ చింతల రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్లో సంస్థ జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకట రమణయ్య, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ చేతుల మీదగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో హెచ్ఆర్సీసీఐ నూతన కార్యాలయాన్ని భారీ ఎత్తున ప్రారంభించినందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సంస్థలో పనిచేసేందుకు ఉత్సాహం ఉన్నవారు లాభార్జన కోసం కాకుండా సేవ చేసే గుణం ఉంటేనే కమిటీ సభ్యులుగా చేరాలని అన్నారు. సంస్థ యొక్క నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని విధివిధానాలను గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం వర్కింగ్ చైర్మన్ బెస్త సంజీవరావు జనరల్ సెక్రెటరీ ఎం బాబురావు రాష్ట్ర మహిళా చైర్మన్ పాదం అజంతా సెక్రటరీ సంక గణేష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీసీఐ సభ్యులు చిలక బత్తిని కనకయ్య సయ్యద్దు షారుక్ ఇమ్రాన్ కొప్పుల రామకృష్ణ వరప్రసాద్ గుర్రం మనోజ్ కన్నెగంటి నాగేశ్వరరావు అలియాస్ థామస్ నవీన్ నాగేశ్వరరావు కార్యాలయం విజయవంతానికి విశేషంగా కృషి చేయడంతో వారిని జాతీయ రాష్ట్ర బృందం అభినందించి దుస్సాల్వతో సన్మానించారు. కార్యక్రమానికి అతిధులుగా నాయకులు బొమ్మల శంకర్ అవినాష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నాటికి సీతారామాలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- **ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 04, నేటి శుభోదయ :** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆలయంలో జరుగుతున్న పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ముక్కోటి ఏకాదశి నాటికి వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఆలయం చుట్టూ తూర్పు, దక్షిణ, పడమర వైపుల కొనసాగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తూ, ఆలయ ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా నిర్మాణాలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి అన్ని ప్రధాన పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు కాలినడకన పరిశీలించిన కలెక్టర్, రోడ్డు విస్తరణ, పాదచారుల మార్గాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వెలుగులు, భద్రత, సూచిక బోర్డులు, ట్రాఫిక్ నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను పుష్కరాలకు ముందే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.చిత్రకూట మండపంలో జరుగుతున్న తొలగింపు పనులను పరిశీలించిన ఆమె, పురాతన రాతి స్తంభాలు, శిల్ప సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో పనులు నిర్వహించాలని ఆదేశించారు. రాతి స్తంభాలను గుర్తింపు సంఖ్యలతో నమోదు చేసి నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నట్లు అధికారులు తెలిపారు.అనంతరం స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది మార్చిలో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోందని, పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక అంశాలను సమన్వయం చేస్తూ పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం రోడ్లు-భవనాల శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఆర్అండ్‌బీ ఈఈ నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ అధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో నాణ్యమైన పోషకాహారం అందించాలి

- **లాల్గాడి మలకపేట కేంద్రాన్ని పరిశీలించిన బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత, ఛైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట , ఆగస్టు 4, నేటి శుభోదయ :** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత గోగుల సూచించారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాలాడి మలకపేట అంగన్‌వాడీ (హెచ్‌బీఏల్) కేంద్రాన్ని మంగళవారం ఆమె, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలు, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి అర్హుడికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.తనిఖీలో అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు జశ్వంత్‌రెడ్డి, మౌనిక బాబు, స్వప్న రాంప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ )



**చిన్నంబావి, మండలం 04, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తాజా గణాంకాల ప్రకారం మండలంలో మొత్తం 24,724 మంది ఓటర్లలో 22,099 మంది ఎలక్టర్ ఫారాలు డిజిటైజ్ చేయబడగా, 22,095 ఫారాలను బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ లు) ధృవీకరించారు. దీంతో 89.38 శాతం పురోగతి నమోదు కావడం విశేషం. మండలంలోని 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి వివరాలను సేకరించడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం, డిజిటల్ నమోదు పూర్తి చేయడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా డూప్లికేట్ ఎంట్రీలు ( డి.ఎస్.ఇ ), గైర్హాజరు, మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల ( ఏ ఎస్ డి / యుఈఎఫ్ ) వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్నికల జాబితాను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దే చర్యల ప్రక్రియ కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు సహాయ ఎన్నికల నమోదు అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి అర్హత కలిగిన ఓటరిని జాబితాలో నమోదు చేయడంతో పాటు అర్హత లేని నమోదులను తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలిన ఓటర్లు తమ ఎలక్టర్ ఫారాలను త్వరితగతిన సమర్పించి, బిఎల్ఓ లకు అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ లు) మరియు సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని తహసిల్దార్ శ్రీనివాస్ ఈ సందర్భంగా కోరారు.

# ఎల్లమ్మ బోనాలు అత్యంత వైభవంగా నిర్వహణ

## -భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు

- **వేలాది మంది భక్తులు.. గ్రామమంతా పండుగ శోభ**



**షాబాద్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** కుమ్మరిగూడ గ్రామంలో శ్రీ ఎల్లమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధులన్నీ పండుగ వాతావరణంతో కళకళలాడగా, డప్పు, మంగళ వాయిద్యాలు, జానపద కళారూపాలు, భక్తి గీతాల మధ్య నిర్వహించిన భారీ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ పోనేమోని శ్రీశైలం, ఉపసర్పంచ్ భరత్, వార్డు సభ్యులు దేశమల్ల యాదయ్య, మహేందర్, నవీన్, శ్రీనివాస్, ఆంధ్రమ్మతో పాటు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేతన రమేష్, మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు పోచయ్య, దేశమల్ల అరుణ ఆంజనేయులు, నక్క శ్రీనివాస్ గౌడ్, మంచానీనారాయణరెడ్డి, కొత్తపల్లివెంకటరెడ్డి, సునిగంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. కురుమ సంఘం నాయకులు పెద్ద కురువ మ్యాగూడెం హనుమంతు, క్యామ నారాయణ, పెద్దేటి నరేందర్, మల్లయ్య, రవి, గవ్వల రాజేందర్, మహేందర్, సందీప్, కృష్ణ, శ్రీనివాస్ నరేష్, లింగం, సాయి, నందు, రాజు, శివశంకర్, కార్తీక్, రమేష్, గణేష్ తదితరులు ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో రంగురంగుల బోనాలను తలపై మోసుకుని భక్తి పారవశ్యంతో ఆలయం వరకు భారీ ఊరేగింపుగా వెళ్లారు. "జై ఎల్లమ్మ తల్లి", "జై జై ఎల్లమ్మ తల్లి" నినాదాలతో గ్రామమంతా మార్మోగింది. గ్రామానికి చెందిన ఆడపడుచులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సమక్షంలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.అమ్మవారి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబాల ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు కళాకారుల విన్యాసాలు, జానపద నృత్యాలు, భక్తి సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో రాత్రివేళ ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయింది.భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య సహాయం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ యువకులు, స్వచ్ఛంద సేవకులు నిరంతరం సేవలు అందించారు.ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాదం, పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం పంపిణీ చేయగా వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల కోసం తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయంగా నిలిచింది.ఉత్సవాల్లో మహిళల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు అమ్మవారి వేషధారణలో పాల్గొని భక్తులను ఆకట్టుకోగా, యువత సంప్రదాయ డప్పు నృత్యాలతో ఉత్సాహాన్ని నింపారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు, పూలతోరణాలు, రంగవల్లులు భక్తులను ఆకర్షించాయి.గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాలుగ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉత్సవాలను నిర్వహించడం విశేషం. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, పాడి పంటల సమృద్ధి నెలకొనాలని కోరుకుంటూ, ప్రతి ఏడాది మరింత వైభవంగా బోనాల మహోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# వైరా పోలీసుల చొరవతో ఒంటరి మహిళకు కృత్రిమ కాలు




**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మానవతా దృక్పథంతో స్పందించిన వైరా పట్టణ పోలీసులు మరోసారి తమ సేవా తత్పరతను చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ (కృష్ణ) జిల్లా రెడ్డిగూడెం మండలం నాగలూరు గ్రామానికి చెందిన ఉప్పుటల జమలమ్మ (56)కు వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు చొరవతో ఆధునిక కృత్రిమ కాలును అందజేశారు.జమలమ్మ గత ఏడాది మధుమేహం కారణంగా ఒక కాలును కోల్పోయారు. ఒంటరి మహిళగా జీవిస్తున్న ఆమెకు నిత్యజీవితంలో తీవ్ర ఇబ్బందులుఎదురవుతున్నాయి. తనకు వచ్చే వృద్ధాప్య పెన్షన్‌తోనే జీవనం సాగిస్తున్న ఆమె, కృత్రిమ కాలు ఏర్పాటు చేయాలని వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావును ఆశ్రయించారు.ఆమె పరిస్థితిని తెలుసుకున్న ఎస్ఐ వెంటనే స్పందించి, విజయవాడకు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు సహకారాన్ని తీసుకున్నారు. ఆయన ఆర్థిక సహాయంతో ఎవల్యూషన్ ప్రోస్థెటిక్స్ సంస్థ ద్వారా అత్యాధునిక కృత్రిమ కాలును కొనుగోలు చేసి, విజయవాడలో జరిగినకార్యక్రమంలోజమలమ్మకు అందజేశారుఈ సందర్భంగా జమలమ్మ మాట్లాడుతూ, "మళ్లీ సాధారణ వ్యక్తిలా నడిచే అవకాశం కల్పించిన వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు, ఆర్థిక సహకారం అందించిన శ్రీనివాసరావుకు జీవితాంతం రుణపడి ఉంటాను" అని భావోద్వేగంగాతెలిపారు.సమాజంలో ఆపదలో ఉన్నవారిని గుర్తించి వారికి అండగా నిలవడం పోలీసుల సామాజిక బాధ్యతలో భాగమని, వైరా పట్టణ పోలీసులు చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసించారు.

# సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గట్టయ్య సెంటర్ బ్రాంచ్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్

- **పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతలకు శుభాకాంక్షలు తెలిపిన బ్యాంకు అధికారులు, సిబ్బంది**



**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో ఉన్న స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని డీసీసీబీ బ్యాంక్ గట్టయ్య సెంటర్ బ్రాంచ్ మేనేజర్, బ్యాంకు సిబ్బంది మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బ్యాంకు మేనేజర్, సిబ్బందికి వారి ఆత్మీయ అభినందనలు, శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# చిన్నంబావి మండల కేంద్రం లో అద్దె భవనాల్లోనే ప్రభుత్వ పాలన

- **తహసీల్దార్ కార్యాలయనికి సొంత భవనాలు లేవు**
- **ప్రజల ఇబ్బందులు పట్టించుకునే వారు ఎవరూ లేరా**



**చిన్నంబావి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** చిన్నంబావి మండలం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ప్రభుత్వ పరిపాలనకు కేంద్ర బిందువులైన తహసీల్దార్ కార్యాలయం, ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతుండడం విచారకరం. ప్రజలకు నిత్యం సేవలందించే ఈ కీలక కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. రోజూ పదుల సంఖ్యలో రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు వివిధ అవసరాల కోసం ఈ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. కానీ అద్దె భవనాల్లో సరైన స్థలం, మౌలిక వసతులు టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు కూడా పరిమిత వసతులతోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నెల అద్దె రూపంలో ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, శాశ్వత భవనాల నిర్మాణంపై మాత్రం ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. ఇదే నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించి సొంత భవనాలు నిర్మిస్తే ప్రభుత్వానికీ, ప్రజలకూ దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుంది. మండల ప్రజల అవసరాలు, సమస్యలు ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఇకనైనా ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు తక్షణమే స్పందించాలి. చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయం, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ముందుగా ప్రభుత్వ కార్యాలయాలకు గౌరవప్రదమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. చిన్నంబావి మండల ప్రజలు ఇప్పుడు హామీల కొరకు కాదు. సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

# గురుకుల పాఠశాలలోని సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తాం

- **పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**



**వైరా, ఆగస్టు 4, నేటి శుభోదయ :** వైరా మండలంలోని వైరా, రెబ్బవరం , ముసలమడుగు లోని గురుకుల పాఠశాలలను సందర్శించి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలలో నెలకొన్న సమస్యలను సేకరించి వాటిని పిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ద్వారా రాష్ట్ర నాయకత్వం ద్వారా పరిష్కరించే విధంగా పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు తెలిపారుఎంతోమంది ముఖ్యమంత్రులను రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి పిలిపించి ఉపాధ్యాయులకు అవసరమైన జీవోలను ఇప్పించిన సంఘం పిఆర్టియు అని తెలిపారురాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా వెలుగొందుతున్న పిఆర్టియుసంఘాన్నిఉపాధ్యాయులందరూ ఇంకా బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ వెల్ఫేర్ స్కూల్స్ పిఆర్టియు కో కన్వీనర్ రాము, గరికపాడు హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ, పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రత్నకుమార్, చంద్రశేఖర్ రెడ్డి, వైరా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, , జిల్లా కార్యదర్శులు కారు మంచి దయాకర్ రావు నిమ్మ తోట జాన్, పిఆర్టియు బాధ్యులు నాగరాజు నజీర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ

## -భక్తులకు భక్తిశ్రద్ధలతో వడ్డించిన గౌడ సంఘం సభ్యులు




**శామీర్‌పే, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా శామీర్‌పేటకు చెందిన దివంగత బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, వాసగౌని గణేష్ గౌడ్ కుటుంబ సభ్యులు, తూంకుంటకు చెందిన ఆంజనేయులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. శామీర్‌పేటకు చెందిన గడియారం మురళీధర్ శర్మ కుటుంబ సభ్యులు బియ్యాన్ని అందజేశారు.అన్నప్రసాద కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజీవ్ రహదారిపై ప్రయాణిస్తున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ బాధితులకు అండగా ఎంపీ డీకే అరుణ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ డీకే అరుణ

**షాద్నగర్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను ఇతర ప్రాంతానికి తరలించాలని కేంద్ర పర్యావరణ,అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను ఎంపీ డీకే అరుణ కోరారు.జీవో నెం. 641 ద్వారా భూమి బది లీఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం. 641 (02–07–2026) ద్వారా సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 252, 278, 361లలో గల 86.00 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ స్థలంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి 'హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (HiMSM)' కు అనుమతులు మంజూరు చేశారని వివరించారు. అయితే, గతంలో ఇదే భూమిని ★ఇకో–టౌన్ ★ప్రాజెక్ట్ కోసం ప్రతిపాదించారని కేంద్ర మంత్రికి ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు.– జీవో 111 నిబంధనల ఉల్లంఘన మరియు పర్యావరణ ముప్పుఈ ప్రతిపాదిత వ్యర్థాల ప్లాంట్ ఉన్న ప్రాంతం చుట్టుపక్కల దాదాపు 50 గ్రామాలు జీవో ఎంఎస్ నెం. 111 (1996) పరిధిలోకి వస్తాయని. ఈ జీవో ప్రకారం హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి కాలుష్య కారక పరిశ్రమలు లేదా తదితర యాక్టివిటీస్ చేపట్టకూడదని ఉన్న నిబంధనలు వివరించారు.ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ లేదా వ్యర్థాల ప్లాంట్ ప్రారంభిస్తే, భూగర్భ జలాలు కలుషితమై ప్రజల తాగునీరు, ఆరోగ్యం మరియు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకువెళ్ళారు.ఈ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారని. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో



ఉంచుకుని, ఈ ప్లాంట్ ఏర్పాటుపై సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ (2016) మరియు ఈఐఏ (EIA) నోటిఫికేషన్ (2006) నిబంధనల ప్రకారం పునఃసమీక్ష జరపాలని డీకే అరుణ కోరారు. అలాగే, స్థానిక ప్రజల అభిప్రాయాలను మరియు అభ్యంతరాలను స్వయంగా వినడానికి సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (CPCB) తో ఒక ప్రత్యేక తనిఖీ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.స్థానిక రైతులు, ప్రజల ఇబ్బందులను,ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బోనాల ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలి

- **శాఖల మధ్య సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా**

**మల్కాజ్‌గిరి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం మల్కాజ్‌గిరి పోలీసుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఊరేగింపు నిర్వాహకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు.ఉత్సవాల సందర్భంగా పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, చెత్త తొలగింపు, వీధి దీపాల నిర్వహణ తదితర పౌర సదుపాయాలను మున్సిపల్ యంత్రాంగం ద్వారా సకాలంలో కల్పిస్తామని తెలిపారు. ఆలయ కమిటీలు, ప్రజలు అధికారులకు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో మల్కాజ్‌గిరి సహాయ పోలీసు కమిషనర్ వి. యాదగిరిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయకుమార్, డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శ్రీను, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహాతో




పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత, అత్యవసర సేవలపై విస్తృతంగా చర్చించి సంబంధిత శాఖలకు తగిన సూచనలు చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మహాదేవపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

- **క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షలు.. అర్హులకు ఉచిత అద్దాల పంపిణీ**

**మంథని/మహాదేవపూర్, ఆగస్టు-04, నేటి శుభోదయ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, ఓమెగా హాస్పిటల్, కరీంనగర్ సుషిత హాస్పిటల్, పుష్పగిరి హాస్పిటల్ వైద్య బృందాలు పాల్గొని క్యాన్సర్ నిర్ధారణతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాయి.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కంటి పరీక్షల్లో అర్హత పొందిన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో మంత్రి శ్రీధర్ బాబు మార్గదర్శకత్వంలో ఉచిత వైద్య



శిబిరాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాటారం డివిజన్‌లో ఇప్పటివరకు 680 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, మంథని నియోజకవర్గంలో సుమారు 45 వేల మందికి కంటి పరీక్షలు, చికిత్సలు అందించినట్లు వెల్లడించారు.

# మన ఊరు–మన కోచింగ్ సెంటర్ విజేతకు మంత్రి శ్రీధర్ బాబు సన్మానం

**మంథని, ఆగస్టు-04, నేటి శుభోదయ :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ★"మన ఊరు–మన కోచింగ్ సెంటర్"★లో శిక్షణ పొంది సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మేకల అనూషను మంత్రి శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించారు. మంథనిలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో జరిగిన కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం అందితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమేనని అన్నారు. పేద విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.సన్మానానికి అనంతరం మేకల అనూష మాట్లాడుతూ, ఉచిత శిక్షణ, ప్రోత్సాహం అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లిపాలతోనే బిడ్డకు బంగారు భవిష్యత్

- **బిడ్డ బలమైన భవిష్యత్తుకు తల్లి పాలే శ్రేయస్కరం**
- **కాకునూరు 1 సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం..**



**కేశంపేట, ఆగస్టు 4, నేటి శుభోదయ :** శిశువుకు తల్లి పాలు అమృతం లాంటివని,పుట్టిన ప్రతి బిడ్డకు తల్లులు కచ్చితంగా తల్లి పాలు పట్టాలని సూచించారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలో కాకునూరు గ్రామంలో జామ మాధవి సమక్షంలో తల్లులకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ,,,డబ్బా పాలు వద్దు...ముర్రు పాలు ఇవ్వాలంటూ పిలుపు నిచ్చారు.శిశువుకు తల్లిపాలు అమృతం లాంటివని,ఇవి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు.అంతేకాకుండా సంపూర్ణ పౌష్టికాహారం,రోగ నిరోధక శక్తిని మరియు అనుబంధాన్ని బలంగా చేస్తాయని సూచించారు.తల్లిపాలు వలన వ్యాధులను రక్షణ కలిగిస్తాయి. దగ్గు జలుబు శ్వాసకోశవాదుల నుండి నివారిస్తాయన్నారు. సులభంగా జీర్ణం కావడం వలన, శిశువు నాడీ వ్యవస్థ,మెదడు ఎదుగుదలకు సహకరిస్తాయని అన్నారు.కావున కచ్చితంగా ప్రతి తల్లి పిల్లలకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు...

# హెచ్ పి వి వ్యాక్సిన్ ను విధిగా వేయించుకోవాలి

- **బ్యాంక్ కాలనీ శ్రీ చైతన్య బ్రాంచి పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్యధికారి**





**ఖమ్మం, ఆగస్టు-04, నేటి శుభోదయ :** క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం బాలికలకు ఇస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను విధిగా ప్రతీఒక్కరూ వేయించుకోవాలని యూపీహెచ్సీ వెంకటేశ్వర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ కోరారు. మంగళవారం బ్యాంక్ కాలనీ బ్రాంచ్ శ్రీచైతన్య పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో 15 ఏళ్ల ఆడపిల్లలకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. గర్భశయ క్యాన్సర్ వ్యాధిని నివారించే లక్ష్యంతో హెచ్ పి వి వ్యాక్సిన్ ను 14 ఏళ్ళు నిండిన ప్రతీ బాలికకు వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై కొంత మంది అపోహలు వ్యక్తంచేస్తున్నట్టు చేసుప్రభావాలు ఉండవని పేర్కొంన్నారు. అర్హులైన ప్రతీ బాలికకు వ్యాక్సిన్ అందజేయాలని ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నిర్దేశిత లక్ష్యన్ని అధిగామించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం తాము అన్ని పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికిపాఠశాలల యాజమాన్యాలు, తల్లి, దండ్రులు బాధ్యత తీసుకోవాలని ప్రతీఒక్కరూ సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేయాలని కోరారు. అనంతరం డాక్టర్ విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది, పిల్లల కుటుంబసభ్యులకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమంపైన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవిశ్రీ తోపాటు సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, పాఠశాల ప్రిన్సిపల్ అర్ నివేదిత, కోఆర్డినేటర్ వై మమత ఏ ఎన్ ఎం లు బి సంధ్య, రహీంబి, ఆశకార్యకర్త స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నైతిక దొల్లతనం మీద విద్యార్థుల తిరుగుబాటు

## -ప్రభాత్ పట్నాయక్

**వనపర్తి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఇటీవల దేశాన్ని కుదిపేసిన విద్యార్థుల తిరుగుబాటు జెన్ జి (యువతరం) ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఎల్లెడలా వ్యాపించిన నిరుద్యోగ సమస్య, తీవ్ర స్థాయిలో సాగుతున్న అవినీతి, దానిలో భాగంగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీక్ లు, వాటి కారణంగా పరిమితంగానైనా ఉన్న అవకాశాలు దూరం కావడం ఈ ఆగ్రహానికి కారణాలుగా అందరూ విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణ సరైనదే అయినా, అది మాత్రమే చాలదు. ఒక 15 సంవత్సరాల అమ్మాయి తాను ఇంటిదగ్గర తల్లికి అబద్ధం చెప్పి జంతర్‌మంతర్ కు వచ్చానని ఒప్పుకుంది. అంత చిన్న వయస్సులో ఆమెను కలవరపరచినది కేవలం తన భవిష్యత్తు అవకాశాల లేమి మాత్రమేనా? కాదు. అంతకన్నా లోతైన అంశాలు ఉన్నాయి. ఈ జెన్ జి ఆందోళన దేశవ్యాప్తంగా అనేక నగరాలకు, పట్టణాలకు దానంతట అదే విస్తరించిందంటే అందుకు ప్రేరేపించిన అంశాలు లోతైనవి ఉన్నాయి. పాలకపార్టీ గాని, ప్రభుత్వం గాని వాటిని కనీసం గ్రహించగలిగే పరిస్థితి లేదు.ఇది 'రాజకీయ' ఆందోళన కాదన్నది స్పష్టమే. దానికి 'నాయకులు' లేరన్నదీ స్పష్టమే. 'నాయకులే' నడిపిన ఉద్యమం అయివుంటే భారతీయ జనతా పార్టీ అటువంటి 'నాయకుల'తో వ్యవహరించడంలో ఆరితేరింది. వాళ్ళ మధ్య చీలికలు తేవడం, వారిని అప్రదిష్టపాలు చేయడం, ప్రలోభాలకు గురి చేసి వాళ్ళని అవినీతిపరులుగా దిగజార్చడం, కొనివేయడం, అవినీతి నిరోధక శాఖ పేరుతోనో, విదేశీ నిధులను అక్రమంగా కలిగివున్నారనో వాళ్ళని బెదిరించడం వంటి పద్ధతులు బిజెపి కి కొట్టిన పిండి. ఈ ఉద్యమానికి 'నాయకులు' లేకపోవడంతో బిజెపికి ఆ పద్ధతులేవీ పారలేదు. అధికార పక్షంగా వాళ్ళ దగ్గర ఉన్న అన్ని అస్త్రాలనూ ప్రయోగించారు కాని అవన్నీ ఘోరంగా విఫలమయ్యాయి. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక దీక్షను విరమించుకున్నా, అదేమీ ఉద్యమం మీద ప్రతికూల ప్రభావాన్ని చూపలేదు. మంత్రి జె.పి.నడ్డా ఇంటికి 'కాక్రోచ్' జనతాపార్టీ నాయకులు ఇద్దరు వెళ్ళి చర్చలు జరపడం కూడా విద్యార్థులకు ఆమోదయోగ్యంగా అనిపించలేదు. ముందస్తు షరతులు నిర్దేశించకుండా చర్చలు జరపడాన్ని విద్యార్థులు అంగీకరించలేదు. సాధారణంగా జరిగే ఉద్యమాల్లో "నాయకులు" తమ "అనుయాయుల" తరఫున చర్చల్లో పాల్గొంటూ వుంటారు. కాని ఇక్కడ అలా జరగలేదు. ఇక్కడ విద్యార్థులు 'నాయకుల' వెనక కాకుండా కొన్ని షరతుల ప్రాతిపదికన (డిమాండ్ల) ఐక్యం అయ్యారు. వాటి విషయంలో ఎటువంటి రాజీకీ వారు సుముఖంగా లేరు.ప్రస్తుత ప్రభుత్వపు నైతిక దొల్లతనం పట్ల విద్యార్థులలో, యువతలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఈ ఉద్యమం ఇంత సర్వవ్యాప్తంగా, ఎక్కడికక్కడ విస్తరించి చాలా స్వల్ప కాలంలోనే ఇంత మద్దతు పొందగలిగిందంటే దాని వెనుక ఉన్న లోతైన కారణం ఇదే. ఉద్యోగావకాశాలు సన్నగిల్లిపోవడమో, వరుసగా ప్రశ్నాపత్రాలు లీక్ కావడమో మాత్రమే ఇంత భారీ సంఖ్యలో జనాన్ని జంతర్‌మంతర్ దగ్గరికి చేర్చలేదు. వ్యవస్థలో 'జవాబుదారీతనం ' అన్నది లేకపోవడం వారిని కదిలించింది. వ్యవస్థలో ఇన్నిన్ని ఘోరమైన వైఫల్యాలు జరుగుతూవున్నా, వాటికి ఎవరూ బాధ్యత వహించడానికి సంసిద్ధం కాకపోవడంతో పాలకుల నైతిక దొల్లతనం పట్ల యువత ఆగ్రహించింది.విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ వెనుక ఆ రాజీనామాతోటే ప్రశ్నాపత్రాల లీకేజి సమస్య పరిష్కరించబడుతుందనో, లేక దెబ్బ తిన్న విద్యా వ్యవస్థ చక్కబడుతుందనో ఎవరూ భ్రమపడలేదు. జంతర్ మంతర్ దగ్గర చేరినవారెవ్వరికీ అటువంటి భ్రమలు లేవు. కాని అతగాడి రాజీనామా విషయంలో వెనక్కి తగ్గేదే లేదన్న వైఖరి వాళ్ళు తీసుకున్నారు. వ్యవస్థలో ఏర్పడిన నైతిక దొల్లతనాన్ని అధిగమించడం కోసమే వారీ నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ఎవరో కొంతమంది ఉన్నతాధికారులనో, ఆ దిగువ స్థాయి ఉద్యోగులనో బాధ్యులుగా చూపించి అక్కడికి సరిపెట్టేయడాన్ని వాళ్ళు ఆమోదించలేదు. రాజకీయ వ్యవస్థలో ఎవరో ఒకరు దీనికి బాధ్యత వహించాల్సిందేనని పట్టుబట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం మీద ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి బాధ్యులమీద చర్యల తీసుకుంటాం అని మోడీ ఇచ్చిన హామీ పని చేయలేదు. ప్రభుత్వం నైతికంగా బాధ్యత వహించాలన్న డిమాండ్ విద్యార్థుల్ని, యువతని –ఇంట్లో చెప్పకుండా పారిపోయివచ్చిన ఆ 15 ఏళ్ళ అమ్మాయితో సహా, పెల్లెట్ గన్నులను ఎదుర్కొన్న ధైర్యవంతులైన యువతీయువకులతో సహా, అందరినీ ఐక్యం చేసింది.ఈ నైతిక దొల్లతనం అనేది ప్రస్తుత ప్రభుత్వం నరనరాల్లోకీ ప్రవేశించింది. అది రాజకీయ వ్యవస్థ అంతటికీ ఒక అంటువ్యాధి మాదిరిగా విస్తరించింది. తమ పార్టీకి ఓటు వేయరేమో అన్న అనుమానంతో కోట్లాదిమంది పౌరులకు ఓట్లు లేకుండా చేయడం, అందుకోసం ఎన్నికల కమిషన్ ను వాడుకోవడం, అసలు ఆ ఎన్నికల కమిషన్‌ను ఏర్పరచడానికే అనైతిక పద్ధతులను ఉపయోగించడం ( ప్రధాన మంత్రి, అతడు నామినేట్ చేసిన మరో వ్యక్తి ఎన్నికల కమిషన్ ను ప్రధానంగా నిర్ణయిస్తారు) ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా, వాటిని తారుమారు చేసేలా ప్రతిపక్ష సభ్యులను కొనివేయడం లేదా బెదిరించి వారిని తమవైపు తిప్పుకోవడం – ఈ పనులన్నీ ప్రజాస్వామ్యం ముసుగులోనే జరుగుతున్నాయి. ఈ నాటకాన్నంతటినీ విద్యార్థులు, యువజనులు చూస్తూనే వున్నారు, తమ వ్యతిరేకతను తెలియజేస్తూనే వున్నారు. ఒక పక్క పాలకవర్గ పెంపుడు జంతువు మాదిరిగా వ్యవహరిస్తూ 'గోడీ మీడియా' ఈ నాటకాన్ని ఆకాశానికి ఎత్తేస్తూంటే, మరోవైపు ఈ బండారాన్ని ప్రశ్నించకుండా ఉండేట్టు చాలామంది ప్రజానీకాన్ని భయభ్రాంతుల్ని చేస్తూ వచ్చారు. అటువంటి సమయంలో విద్యార్థులు ఈ దుర్మార్గాన్ని బహిరంగంగా ప్రశ్నించే దమ్ము చూపించారు. మోడీ భజన సంతతినీ అవహేళన చేస్తూ ప్రదర్శించిన పోస్టర్లు, కార్టూన్లు ఈ వ్యతిరేకతనే బహిర్గతం చేశాయి. దాంతోబాటు భయంతో చచ్చుబడిపోయిన అనేకమందిలో మళ్ళీ చలనాన్ని కలిగించాయి.నిజానికి ఈ ప్రభుత్వం దేనికీ చలించదు, వెనకడుగు వేయదు , దేనికైనా వెనకాడదు అన్న భయాన్ని ప్రజల్లో నిలబెట్టడానికే పోలీసులు ఆందోళనకారులపట్ల అంత కర్కశంగా వ్యవహరించారు. పెల్లెట్ గన్నులు, మేకులు దిగ్గొట్టిన లాఠీలను ప్రయోగించారు. బాష్పవాయువు ప్రయోగించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించింది. ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయడంతోబాటు వాళ్ళు ఎవరికి వారుగా విడి విడి వ్యక్తులుగా, ఏకాకులుగా భావించేట్టు ప్రభావితం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ఎవరికి వారు తమకేమీ చేతకాదని, తామేమీ చేయలేని అశక్తులమని భావిస్తూ, ప్రభుత్వం తిరుగులేని మద్దతుతో, బలంతో కొనసాగుతోందని భ్రమ పడుతూ చెదిరిపోతారని ఆశించింది.ఈ విధమైన నైతిక దొల్లతనం అన్ని ఫాసిస్టు ప్రభుత్వాలకూ ఉండే ఒక లక్షణం. 1930 దశకంలో జర్మనీలో ముందుకొచ్చిన నాజీ ఉద్యమం గుత్త పెట్టుబడి మీద కారాలు మిరియాలు నూరడంతో మొదలుపెట్టింది. కానీ ఆ ఉద్యమం వెనుక ఉన్నది కొంతమంది గుత్తపెట్టుబడిదారులే. అధికారంలోకి వచ్చాక అదే గుత్త పెట్టుబడిదారులతో ఒడంబడిక కుదుర్చుకుంది. అటువంటి ఒప్పందం కుదరడానికి వీలుగా తన సొంత అనుయాయులలో సైతం అనేకమందిని అది ఊచకోత కోయడానికి వెనుకాడలేదు. ఎర్నెస్ట్ రోమ్ నాయకత్వంలో గుత్త పెట్టుబడికి వ్యతిరేకంగా నిలిచిన తమ సహచరులను "విచ్చుకత్తుల విషమ రాత్రి" (నైట్ ఆఫ్ లాంగ్ నైవ్స్) లో బలి తీసుకుంది. గుత్త పెట్టుబడితో కూటమి కట్టడానికి సిద్ధపడింది. అది దాని నైతిక దొల్లతనానికి నిదర్శనంగా నిలిచింది. నేటి నయా ఫాసిస్టులు కూడా గుత్త పెట్టుబడితో, ముఖ్యంగా అందులో కొత్తగా బలపడుతున్న ఒక భాగంతో అధికారంలోకి రావడానికి ముందే ఒడంబడిక కుదుర్చుకున్నారు. యథేచ్ఛగా దేశాన్ని దోచుకోడానికి గుత్తపెట్టుబడిదారులకు అవకాశం కల్పించే అటువంటి ఒడంబడికలతో నైతికత కాస్తా అదృశ్యం అవుతుంది.ఎటువంటి నైతికతా లేకుండా పోయింది కనుకనే ఫాసిస్టులకి ఇప్పుడు గోబెల్స్ తరహా ప్రచారం అవసరమైంది. మన దేశంలో బాలీవుడ్ నటులు "మోడీతో ఇది సాధ్యమే" ( మోడీ హై తో ముమ్కిన్ హై) అంటూ భజనలు చేసేలా వారిని ఒత్తిడి చేస్తున్నది ప్రభుత్వానికి నైతికత కొరవడినందువల్లనే.ఈ నైతిక దొల్లతనాన్ని సవాలు చేయగల సరైన స్థానంలో ఉన్న ఒక సామాజిక తరగతి మన విద్యార్థులు. వాళ్ళు కపటం లేనివారు. ఆదర్శ భావాలతో ఉంటారు. చాలా విషయాలను తెలుసుకుంటూ వుంటారు. ఆలోచిస్తారు. భయమన్నది ఎరుగరు. నైతిక విలువలను గౌరవిస్తారు. ఈ లక్షణాలన్నీ కలిసి ఈ ప్రభుత్వ నైతిక దొల్లతనాన్ని సవాలు చేయగల సామర్థ్యాన్ని వాళ్ళకి కలిగించాయి. ఆ ప్రభుత్వ గోబెల్స్ తరహా ప్రచారాన్ని తిప్పికొట్టగల నైపుణ్యం వారికి ఉంది. విద్యార్థులు సాధించిన విజయం నైతికమైనదే అయినా, రాజకీయాల్లో నైతిక విలువల ప్రాధాన్యతను ఎత్తి చూపగలిగినదే అయినా, దానితో మాత్రమే ఈ వ్యవస్థ మారిపోయిందని అనుకోరాదు. ఒక చిరుతపులిని బోనులో బంధించినంత మాత్రాన దాని వంటి మీద మచ్చలు పోవు కదా!విద్యార్థులు ముందుకు తెచ్చిన డిమాండ్లు ఈ వ్యవస్థలో ఎటువంటి మార్పునూ తెచ్చేవి కావు. పాలనా వ్యవస్థలలోనూ మార్పులు తీసుకురావు. అటువంటి డిమాండ్లనే గనుక ముందుకు తెచ్చివున్నట్టైతే అప్పుడు వాటిమీద చర్చ చాలా జరిగివుండేది కాని ఉద్యమం ఇంత వేగంగా, ఇంత అప్రయత్నంగా దేశవ్యాప్తంగా విస్తరించి వుండేది కాదు. రైతాంగ ఉద్యమానికి, విద్యార్థి ఉద్యమానికి మధ్య తేడా ఒక్కటే కొట్టవచ్చినట్టు మనకి కనిపిస్తుంది. రైతు ఉద్యమం ప్రధానంగా వర్గ ఉద్యమం. ఒక ప్రధాన వర్గం ప్రయోజనాల పరిరక్షణ కోసం నడిచిన ఉద్యమం అది. ప్రభుత్వం నైతిక బాధ్యతను వహించాలన్న డిమాండ్ తో విద్యార్థి ఉద్యమం నడిచింది. అదే రైతు ఉద్యమం చూస్తే ప్రభుత్వం తెచ్చిన వ్యవస్థాగత మార్పులను వెనక్కి తిప్పికొట్టడం కోసం అది నడిచింది. నయా ఉదారవాద వ్యవస్థలో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకోసం, ఆ సామ్రాజ్యవాదులతో సమీకృతమైన గుత్తపెట్టుబడిదారీవర్గం ఒత్తిడితో తీసుకువచ్చిన మార్పులను రైతు ఉద్యమం వ్యతిరేకించి పోరాడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవస్థీకృతమైన మార్పులను వేటినీ ఈ ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా తీసుకువచ్చే పరిస్థితి లేదు. అందుచేత ఈ నయా ఫాసిస్టు ప్రభుత్వం, తన ప్రతిష్ట మసకబారినప్పటికీ, ప్రజల్లో సృష్టించిన భయోత్పాత వాతావరణం చెదిరిపోయినప్పటికీ, మళ్ళీ వాటిని పునః ప్రతిష్టించేందుకు తన సర్వశక్తులనూ ఒడ్డుతుంది.రాబోయే రోజుల్లో మెజారిటీ ప్రజా సమూహాన్ని మతతత్వ భావోద్వేగాలకు మరింత ఎక్కువగా లోనయ్యేట్టు చేయడం, మత ఘర్షణలను సృష్టించడం, పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలను రెచ్చగొట్టడం ( ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్ దక్షిణాసియా దేశాల వ్యవహారాలన్నీ తన కనుసన్నల్లోనే జరగాలని పట్టుబడుతున్న నేపథ్యంలో ఇది కొంత కష్టసాధ్యం కావచ్చు) ఉద్యమాల "నాయకత్వాన్ని" లోబర్చుకోవడం కోసం ప్రయత్నించడం వంటివి ఈ ప్రభుత్వం వైపు నుండి జరుగుతాయి.ఈ నయా ఫాసిస్టుల మోసాన్ని, కాపట్యాన్ని, అన్నింటినీ మించి దాని విద్వేష రాజకీయాలని ఎండగట్టడంలో విద్యార్థి ఉద్యమం అమోఘమైన పాత్ర పోషించింది. "అధినాయకుడికి" తిరుగే లేదన్న ఒక భ్రమను పటాపంచలు చేసింది. కొన్నేళ్ళుగా దేశాన్ని ఆవరించిన భయోత్పాత వాతావరణాన్ని అది చెదరగొట్టింది. ఈ నయా ఫాసిస్టు పాలన రాజకీయంగా సవాలు చేయగల దారిని అది చూపించింది.



# అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై కేసు నమోదు

## : ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్స్ లో ప్రదర్శన చెల్లుబాటు అయ్యే ఎలాంటి అనుమతి లేకుండా "ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్" పేరుతో ప్రదర్శనను నిర్వహిస్తున్న నిర్వాహకుడు గరిమెల్ల జానకి రామయ్య పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సెక్టార్ డ్యూటీ పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ పి. వెంకటేష్ కు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు పెవిలియన్ గ్రౌండ్‌లో గరిమెల్ల జానకి రామయ్య అనే వ్యక్తి, సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉందనితప్పుడు ప్రచారం చేస్తూ "ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్" పేరుతో ఒక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి, ప్రదర్శన నిలిపివేసినట్లు తెలిపారు.

# శరీర అవయవ దానం అవగాహన కార్యక్రమం






**మంథని/భూపాలపల్లి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ వైద్య కళాశాల, భూపాలపల్లిలో అవయవ, శరీర, నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని అవయవ దానం చేసే స్థితిలో ఉండాలని, వైద్య విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పించేందుకు ముందుండాలని సూచించారు.నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ రాజా భరత్ కుమార్ నేత్రదానం ప్రాముఖ్యతను వివరించగా, తెలంగాణ కంటి చర్మ నేత్ర దేహ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ లింగం అవయవ, దేహదానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేష్ అధ్యక్షత వహించి విద్యార్థులతో అవయవ దాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సంఘం ప్రతినిధులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# కలశ పూజ, ఊరేగింపులో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు తోడేటి లింగరాజు



**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఖమ్మం పట్టణంలోని వికాస తరంగిణి, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అష్టదిక్కుల ఆంజనేయ స్వామి దేవాలయాల ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు 42వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తోడేటి లింగరాజు పాల్గొన్నారు.ఇందులో భాగంగా నిజాంపేటలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం నుంచి కలశ పూజ, ఊరేగింపు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తోడేటి లింగరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కలశ ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## -జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చుంచు రామకృష్ణ పిలుపు

**ఏన్కూరు, ఆగస్టు 4, నేటి శుభోదయ :** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆదివాసి 9 తెగల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. ముందుగా కొమరం భీమ్, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంస్కృతి సంప్రదాయాల లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు జాతి గుండె చప్పుడు తుడుం దెబ్బ కార్యచరణ రూపొందించనున్నట్లు దీనిలో భాగంగా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలంలో పర్యటించి చైతన్యం పరుస్తున్నామని, అదేవిధంగా ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అడవులను నమ్ముకుని అటవీ సంపదను కాపాడుకుంటూ జీవిస్తున్న ఆదివాసుల కు పాలకులు సంపూర్ణ సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల ఆధ్వర్యంలో కొమ్ము నృత్యాలు సాంస్కృతిక, సంప్రదాయాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకాశం స్టేడియంలోకి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ సభకు విచ్చేస్తున్నారని వేలాది మంది కదలి రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముక్తి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు





మల్కం లక్ష్మి , దనసరి నవీన్, జార సాంబయ్య, పూనమ్ సుధీర్, ముక్తి వెంకటేశ్వర్లు, ముక్తి లక్ష్మీనారాయణ, వాసం శ్రీనివాసు, వాసం రామారావు, మల్కం శ్రీనివాసు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం

## -వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఏన్కూరు, ఆగస్టు-04, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక రైతు వేదికలో మంగళ వారం కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపేట వేస్తుందని ఆయన అన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను అందజేస్తుందని అన్నారు. ముస్లింలకు ప్రత్యేకంగా మైనార్టీ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు , ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేద ప్రజలకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శేషగిరిరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్రావు, సొసైటీ




అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, జిల్లా సెక్రెటరీ సామెల్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఏ బ్లాక్ వేముల కృష్ణ ప్రసాద్, మొగిలి నాగరాజు,నాయకులు మేడ ధర్మారావు, భూక్యా లాలు నాయక్, వాసిరెడ్డి నాగేశ్వర రావు, గాలిబ్ సాహెబ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన్‌పల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మి నారాయణ సస్పెన్షన్

## -ఆదివాసీ యువకులపై దాడి

**మంథని/జన్నారం, ఆగస్టు-04, నేటి శుభోదయ :** జన్నారం మండలంలోని ఇంధన్‌పల్లి ఫారెస్ట్ రేంజ్ ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ జి. లక్ష్మీనారాయణను సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం సర్కిల్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి డా. బి. ప్రభాకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నాయకపుగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ యువకులపై జరిగిన దాడి ఘటన ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న లక్ష్మీనారాయణ సస్పెండ్ చేయాలంటూ తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో సస్పెన్షన్ ఆర్డర్ రావడంతో పలుకుల సంఘాలతో పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సంఘాలు ఏకమై తనకు మద్దతు ఇస్తామని ప్రకటించడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్ని వర్గాలు ఒకట్టైతే ఎంతటి విజయాన్నైనా సాధించుకోవచ్చని అందుకు ఇదే నిదర్శనమని ఆయన అన్నారు ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ అటవీ సంరక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన సమాచారాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు తెలియజేయడంలో విఫలమవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం, ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ఉన్నతాధికారుల విచారణలో తేలడంతో తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) రూల్స్–1991 ప్రకారం ఆయనను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేయడం జరిగిందని ప్రధాన అటవీ అధికారి డాక్టర్ ప్రభాకర్ అన్నారుఆదివాసీ యువకులపై జరిగిన దాడి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఆందోళనలు నిర్వహించాయి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దఎత్తున డిమాండ్ చేయగా, ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఆ విచారణ నివేదిక ఆధారంగా ప్రధాన అటవీ సంరక్షణాధికారి ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.




సస్పెన్షన్ కాలంలో జి. లక్ష్మీనారాయణ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని, శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.వారం రోజుల క్రితమే సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న అధికారి, ఇప్పుడు సస్పెన్షన్‌కు గురికావడం అటవీ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆదివాసీ యువకులపై జరిగిన ఘటనలో బాధ్యులపై చర్యలు ప్రారంభం కావడంతో బాధిత కుటుంబాలు, ఆదివాసీ సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. మరోవైపు, ఈ ఘటనలో పాత్ర ఉన్న ఇతర అధికారులపై కూడా పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పట్టు సాగుతో పసిడి రాబడి,పట్టు పరిశ్రమ అభివృద్ధికి జిల్లా డిఆర్ఓ పిలుపు



**వరంగల్ , ఆగస్టు 4, నేటి శుభోదయ :** కేంద్ర పట్టు బోర్డు ఆధ్వర్యంలో హనుమకొండ పట్టు పరిశ్రమ శాఖ సహకారంతో హనుమకొండ డిసిఓ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన " మేరా రేషమ్ మేరా అబిమాన్ 2.0" వాటాదారుల సంప్రదింపుల సమావేశంలో హనుమకొండ డిఆర్ఓ శ్రీనివాస రావు ప్రసంగిస్తూ, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి మరియు భావి తరాల సంక్షేమానికి పర్యావరణహిత వ్యవసాయం ఎంతో అవసరమని తెలిపారు.సాంప్రదాయ పట్టు పరిశ్రమతో పాటు పండ్ల మల్బరీ సాగును కూడా చేపట్టాలని రైతులను ప్రోత్సహించారు. పండ్ల మల్బరీ పోషక విలువ మరియు వాణిజ్యపరమైన ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు."నేల నుండి పట్టు" అనే భావనను సాకారం చేయడానికి జిల్లాలోనే రీలింగ్, ట్విస్టింగ్, నేత మరియు విలువ-ఆధారిత యూనిట్లను ఏర్పాటు చేయాలని వ్యాపారవేత్తలను ప్రోత్సహించారు. పట్టు రంగ అభివృద్ధికి మరియు సుస్థిర గ్రామీణ జీవనోపాధుల కల్పనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.సమావేశంలో వజ్రమ్మ, సైంటిస్ట్-బి మైసూర్ కేంద్ర పట్టు బోర్డు వారు ఎంఆర్ఎంఏ 2.0 లక్ష్యాలు, సాంకేతిక జోక్యాలు మరియు జిల్లాలో పట్టు పరిశ్రమను ప్రోత్సహించడానికి కేంద్ర పట్టు బోర్డు చేపడుతున్న పరిశోధన కార్యక్రమాల గురించి వివరించారు జి.అనసూయ,పట్టు పరిశ్రమ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ పట్టు పరిశ్రమ చేపట్టే రైతులకు పూర్తి ఆర్థిక చేయూత లభించడమే కాక యువత జీవన ఉపాధికి విస్తృతమైన అవకాశాలు లాబిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా నోడల్ ఆఫీసర్ సంజీవ రెడ్డి,భువన సైంటిస్ట్-బి, సాంకేతిక అధికారి రాఘవేందర్,అగ్రికల్చర్ సహాయ సంచాలకులు మల్లయ్య, పట్టు పరిశ్రమ అధికారి కూడా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పట్టు రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మార్కెటింగ్ సహాయం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమల సూపర్డెంట్ అర్షం రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వెల్జాల్ భక్తిపారవశ్యం.. ఆలయాల నిర్మాణంపై వెల్జాల్ గ్రామస్తుల ఆశలు!

- **ప్రతి ఏటా అంగరంగ వైభవంగా బోనాల జాతర గ్రామ దేవతలకు నూతన ఆలయాలు నిర్మించాలని, నిధులు కేటాయించాలంటున్న భక్తులు**



**తలకొండపల్లి, ఆగస్టు 4, నేటి శుభోదయ :** భక్తి శ్రద్ధలకు, ఆచార సంప్రదాయాలకు నిలయం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామం. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే గ్రామ దేవతల బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతాయి. గ్రామంలో బోనాల పండుగ దగ్గరికి వస్తుండడంతో భక్తులు గ్రామంలోని గ్రామ దేవతలకు ఎవరైనా దాతలు, ప్రభుత్వం నూతన దేవాలయాలు నిర్మించాలని కోరుకుంటున్నారు.ఊరు ఉమ్మడిగా తరలి వచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించడం ఇక్కడి ఆనవాయితీ. అయితే, ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ గ్రామంలోని పలు గ్రామ దేవతల ఆలయాలు సరైన వసతులు లేక, పురాతనమై శిథిలావస్థకు చేరుకున్నాయి.దీంతో తమను చల్లగా చూసే అమ్మవార్లకు నూతన దేవాలయాలను నిర్మించాలని గ్రామ ప్రజలు,భక్తులు కోరుతున్నారు.గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు ఇవే:రామేశపల్లి మైసమ్మ తల్లి ఆలయం: గ్రామ శివారులో కొలువై ఉండి, కోరిన కోర్కెలు తీర్చే 1)రామేశపల్లి మైసమ్మ తల్లికి తక్షణమే నూతన దేవాలయం నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.2)ఈదమ్మ తల్లి ఆలయం: భక్తుల ఇలవేల్పు ఈదమ్మ తల్లికి కూడా నూతన ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.3)కిల మైసమ్మ తల్లి ఆలయం: కిల మైసమ్మ తల్లికి కొత్తగా దేవాలయం నిర్మించడంతో పాటు, గుట్టపైకి వెళ్లే భక్తుల సౌకర్యార్థం నూతనంగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.4)దండు పోషమ్మ తల్లి ఆలయం: ఊరి పొలిమేరల్లో ఉండి గ్రామ రక్షణగా నిలిచే దండు పోషమ్మ తల్లికి నూతన ఆలయాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు పేర్కొంటున్నారు.ప్రభుత్వం,దాతలు స్పందించాలి..ఏటా బోనాల పండుగకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారని,ఆలయాలకు సరైన భవనాలు లేకపోవడంతో వర్షాకాలం,ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని, అలాగే దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయాల పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించాలని వెల్జాల్ గ్రామ ప్రజలు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.

## సర్ ను పూర్తి స్థాయిలో చేయడానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కిస్మత్ పూర్ లో గల రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సర్ కార్యక్రమం పై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 60 శాతం మంది ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ఓ లకు అందజేశార న్నారు. మిగతా ఓటర్లు కూడా మిగిలిన ఆరు రోజులలో తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి ఇచ్చే టట్లు రాజకీయ పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఓటర్లు తమ పేర్లను మ్యాపింగ్ చేసుకోనట్లయితే బీ ఎల్ ఓ లను కలసి మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాలలో సర్ కార్యక్రమాలను పరిశీలించిన సంగీత వీరేందర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 4, నేటి శుభోదయ :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ఓటర్ క్రమబద్దీకరణ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సర్ జరుగుతున్న ఓటర్ ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ వార్డ్ కమిటీ మెంబెర్ సంగీత వీరేందర్ గౌడ్. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ లోని విడియా కాలనీ, ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జేపీ నగర్ కమిటీ హాల్ లోని పలు కేంద్రాలలో పరిశీలన చేసి ఓటర్ నమోదు ప్రక్రియ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంత మంది నమోదుకు రానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10వ తేదీ లోగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని తెలియజేశారు. సర్ కార్యక్రమ నిర్వాహక కేంద్రం లో బి ల్ ఓ లు, బి ల్ ఏ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ,మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బ్రహ్మానందం నాగరాజు ,అజయ్ రెడ్డి, ఉయ్యూరు రామారావు మరియు కాలనీవాసులు మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## శ్రీరామ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 4, నేటి శుభోదయ** ఆగస్టు 1 నుండి 7 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కొండా పూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ 'బి' మరియు 'సి' బ్లాక్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను, బిడ్డకు జన్మించిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరంగా తెలియజేశారు. తల్లిపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఉంచుతాయని వివరించారు. అంతేకాకుండా గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహార నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వేడుకగా "అన్నప్రాసన" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పి. రాధ, మౌలానీ, ఆశా కార్యకర్త సుజాతతో పాటు స్థానిక బాలింతలు, గర్భిణులు , తల్లులు పాల్గొన్నారు.



## 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- కంబాలపల్లి ఆనంద్దిండి**



**దిండి (గుండ్లపల్లి), ఆగస్టు 4, నేటి శుభోదయ :** ఈ నెల 10న ప్రజా సంఘాలు, సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.మంగళవారం గుడిపల్లి మండలంలోని గాట్ నెమలిపురం గ్రామంలో నిర్వహించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో జైల్ భరో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం భరించే 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం సరైన విధానం కాదని విమర్శించారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు వ్యవసాయ ఉత్పత్తులకు సాగు వ్యయానికి అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతు ఉద్యమంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు.26 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం కార్మికులకు అన్యాయమని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, గ్రాట్యుటీ, బీమా వంటి హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనపై ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. నీట్ పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ, వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య, గుడిపల్లి మండల కార్యదర్శి కోన్‌రెడ్డి లక్ష్మయ్య, రైతు సంఘం నాయకులు చంద్రమౌళి, బూరి రాములు, లింగస్వామి, వెంకటరాములు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

- మధిర ప్రాజెక్టు మడుపల్లిలో ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు
- సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో





**మధిర, ఆగస్టు 4, నేటి శుభోదయ :** మధిర –: మధిర ప్రాజెక్టు సెక్టార్ 2 మడుపల్లి అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో మ ంగ ళ వార ం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణ శ్రీ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలు తప్పక బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. డబ్బా పాలు పట్టించటం వలన శిశువు ఎదుగుదలతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. అనంతరం.. వార్డ్ కౌన్సిలర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ నవజాతి శిశువులకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాలు వినియోగం ఎంతో అవసరమని వివరించారు. అనంతరం డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బా పాలు వద్దు – తల్లి పాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన, మరియు గర్భిణీలకు, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ లక్ష్మి తులసి, సునీత,డాక్టర్ సుష్మ, వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి ,సితారా అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి , రాధామాణిక్యం, శివకుమారి, మేరీ కుమారి, ఆయాలు విజయ, మరియు బాలింతలు, గర్భిణీలు, తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్న జిల్లా ఎస్పీ డా. శబరీష్**



**మహబూబాబాద్, ఆగస్టు 4, నేటి శుభోదయ :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆగస్టు 5న మధ్యాహ్నం 12.00 గంటలకు మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆగస్టు నెల మొత్తం జిల్లాలో సైబర్ నేరాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాలను నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్‌లు, ఓటీపీ, కేవైసీ, సోషల్ మీడియా, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు – ఆలోచించు – నిజం నిరారించు – సైబర్ భద్రత పెంచు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా నేటి నుండి ఆగస్టు నెల పొడవునా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, గ్రామ పంచాయతీలు మరియు సాధారణ ప్రజల భాగస్వామ్యంతో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు ఎస్పీ సూచించారు.

నేటి శుభోదయ
బుధవారం | హైదరాబాద్
05 - 08 - 2026
www.netisubhodaya.com


## మహిళ మెడలోని పుస్తెల గొలుసు లాక్కెళ్లిన దుండగులు



**నాగోల్; ఆగస్టు, 4, నేటి శుభోదయ :** ఆర్. కె నగర్ లోని చర్చి లో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెల గొలుసును ముగ్గురు దుండగులు లాక్కెళ్లిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం ప్రాంతంలో మంగళ వారం సాయంత్రం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఆర్ కాలనీకి చెందిన సాగ్గం ధనమ్మ(56) సాయంత్రం చర్చి నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలోని వీధిలో పల్సర్ బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు పుస్తెల గొలుసును లాక్కొని తట్టి అన్నారం వైపు పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సమాచారం అందుకున్న వనస్థలిపురం ఏసీపీ  కాశి రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగగా, ఘటన జరిగిన ప్రాంతంతో పాటు వారు పారిపోయిన మార్గంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ సమస్యలు పరిష్కరించాలి

- ఎంఈఓ బాబు కి వినతి పత్రం అందజేత
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదు



**ఖమ్మం, ఆగస్టు 4, నేటి శుభోదయ :** పిడిఎస్ యు ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సందర్శించడం జరిగింది.  అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తినడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని మండలం ఎంఈఓ రాంబాబు కి వినతిపత్రం అందజేయడం. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించకుండా మధ్యాహ్న భోజనాన్ని సరిగా పెట్టకుండా మెనూ ప్రకారం పక్కదారి పట్టించిన పరిస్థితి ఈ తిరుమలాయపాలెం మండలం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వర్కర్స్,  హెచ్ఎం కలిసి విద్యార్థులకు మంచి ఆహారం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే విద్యార్థులకు మెనూ పెట్టకుండా పక్కదారి పట్టిస్తున్న స్కూల్ సిబ్బంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని జిల్లా అధికారులు తక్షణమే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఈ విషయం మీద పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ డీఈవో ఎంఈఓ  స్పందించాలని డిమాండ్ చేశారు.  లేనిపక్షంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థుల తరఫు నుంచి ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు శ్రీకాంత్, నరసింహ, శ్రీకాంత్, మండల నాయకులు వంశీ పాల్గొన్నారు.

## సరిహద్దులు దాటిన గౌడన్నల మానవత్వం

- ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు గీతబంధు సేవా ట్రస్ట్ అండ
- రెండు బాధిత కుటుంబాలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం






**మహబూబాబాద్, ఆగస్టు 4,, నేటి శుభోదయ :**
గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గీతబంధు సేవా ట్రస్ట్.. ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధులు కేసముద్రం ప్రాంతానికి చేరుకుని ప్రమాదాల్లో మృతి చెందిన ఇద్దరు గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మల్లేశం తాడిచెట్టుపై గీత వృత్తి నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందారు. అలాగే కేసముద్రం గ్రామానికి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ తాడిచెట్టుపై నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. కాళ్లు, చేతులు, నడుముకు తీవ్ర గాయాలు కావడంతో సుమారు పది రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి.సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో ఆర్థిక సాయంబాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీఐ బుర్ర సురేష్ గౌడ్ ఈ విషయాన్ని గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో స్పందించిన ట్రస్ట్ ప్రతినిధులు కేసముద్రానికి చేరుకుని రెండు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచేలా చొరవ చూపిన సీఐ బుర్ర సురేష్ గౌడ్‌కు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఏ రాష్ట్రంలో గీతన్నకు ఆపద వచ్చినా అండగా ఉంటాంగీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ.. గీత కార్మికులు ఏ రాష్ట్రంలో ఉన్నా వారికి ఆపద ఎదురైతే తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు గీత వృత్తిలో పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోయిన వారికి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమన్నారు. గీత కార్మికులు, వారి కుటుంబాలు ఆపద సమయంలో ఇబ్బందులు పడకుండా అవసరమైన సమయంలో సహాయం అందించేందుకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ గీత కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.గీతబంధు ట్రస్ట్ సేవలు అమూల్యంస్థానిక గౌడ సంఘం నాయకులు కన్నె కన్నయ్య గౌడ్, మోడం రవీందర్ గౌడ్, రాడం వెంకన్న గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రాలు వేరైనా గీత కార్మికుల కోసం స్పందించి కేసముద్రం వచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కేసముద్రం వరకు వచ్చి ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం గౌడన్నల ఐక్యతకు, మానవతా దృక్పథానికి నిదర్శనం అని కొనియాడారు. గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సింహాచలానికి ఘన సన్మానంబాధిత గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలాన్ని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగు డాంగయ్య గౌడ్, బండారి విజేందర్ గౌడ్, చింతనూరి వెంకన్న గౌడ్, గండి శ్రీనివాస్ గౌడ్, పబ్బతి సారంగపాణి, బండారి గోపి గౌడ్, ఓరుగంటి వెంకన్న, పోడేటి దినేష్ గౌడ్, రాడేం శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, బండారు గోపిచందర్, బండారు రాజు గౌడ్, బండారు శ్రవణ్ గౌడ్, పబ్బతి సత్యనారాయణ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు, గీతబంధు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మహబూబాబాద్ నుంచి హైదరాబాద్ వరకు కొనసాగుతున్న గీతన్నల చైతన్యయాత్రకు కురవి మండల కేంద్రంలో గౌడ సంఘాల ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యం. రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల ప్రముఖులు సిహెచ్. శ్రీనివాస్, బాలగాని నవీన్, బండి దీపక్, గందసిరి శ్రీనివాస్, మట్ట చిన్నసైదులు, బస్వ ప్రభాకర్, గోరు వీరయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ నందు నూతన కార్యాలయం ప్రారంభం

- అనంతరం మన్సూరాబాద్ డివిజన్ యువనాయకులు.జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**మన్సూరాబాద్; ఆగస్టు, 4, నేటి శుభోదయ :**
ఢిమన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొని రఘువీర్ రెడ్డికి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలోపేతంలో యువత కీలకపాత్ర పోషించాలని ప్రజలకు మరింత చేరువయ్యేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ  నాయకులు,ఉద్యమకారులు,కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలి



**నాగోల్ మెట్రో స్టేషన్, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
సమాజం మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని ఉస్మానియా హాస్పిటల్ సైక్రియాటిస్ట్ డాక్టర్ లోకేష్ చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా మీన్స్ మెడికల్ ఎడ్యుకేషన్ నేచర్ సర్వీస్ నాగోల్ మెట్రో స్టేషన్  వారి ఆధ్వర్యంలో రామంతపూర్ జేఎస్ పీఎస్ హోమియో ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ చౌహాన్ మాట్లాడుతూ... విద్యార్థులకు మానసిక వ్యాధిగ్రస్తుల గురించి వారి స్థితిగతుల గురించి వివరించారు. సమాజంలో మానసిక వ్యాధిగ్రస్తులు కూడా ఒక రుగ్మతతో బాధపడుతుంటారని వారికి చికిత్స అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని అది మాధవ సేవతో సమానమని పేర్కొన్నారు.మీన్స్ మెడికల్ ఎడ్యుకేషన్ నేచర్ సర్వీస్ సెంటర్లో గత 20 సంవత్సరాలుగా మానసిక వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుని సేవలు అందిస్తున్నారని ఈ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ జ్ఞాన ప్రకాష్ ని వారు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు అందించారు. అనంతరం జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ... ఈ మానసిక వ్యాధిగ్రస్తుల కు చికిత్స అందించడానికి ముందుకు వచ్చిన డాక్టర్ లోకేశ్ చౌహాన్ కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించి ఈ మానసిక వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని కోరారు. ఈ క్రమంలో రామంతపూర్ జేఎస్ జిపి హోమియో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620